ధర్మంచండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

స్కూల్ వ్యాన్ ల ఫిట్ నెస్ పరీక్షలకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి,ఆగష్టు 12 (వార్తాప్రభ) : అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లె హైవే క్రాస్ సమీపంలో స్కూల్ వ్యాను బోల్తాపడిన ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ప్రమాదంలో భవిష్య అనే చిన్నారి మృతి చెందడంపై సీఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్కూల్ బస్సుల ఫిట్ నెస్ పై రవాణా శాఖ అధికారులు డ్రైవ్ నిర్వహించాలని, ఫిట్ నెస్ లేకుండా స్కూల్ బస్సులు నడుపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సంపుటి : 23 | సంచిక : 147 | ది.13-8-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

దేశంలోనే బెస్ట్ హాస్పిటల్స్ గా సర్కారు దవాఖానాలను తీర్చిదిద్దండి

- వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ విధానాలు అమలు చేయండి
- టెలి మెడిసిన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు
- గత ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రులను భ్రష్టుపట్టించడంతో ప్రజల్లో నమ్మకం సన్నగిల్లింది
- కిడ్నీ బాధితుల వివరాలు మండలాల వారీ సేకరించాలి
- ప్రభుత్వాసుపత్రుల్లో పరిశుభ్రత తప్పని సరి...రోగులకు శుభ్రమైన బెడ్ షీట్లు అందించాలి
- డోలీ మోతలు కనిపించకూడదు...ఫీడర్ అంబులెన్స్ ల ద్వారా రోగులను తరలించాలి
- క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- వైద్యఆరోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి,ఆగష్టు 12 (వార్తాప్రభ) : వైద్య ఆరోగ్య శాఖలో 2014-19 మధ్య అమలు చేసిన ఉత్తమ విధానాలను మళ్లీ ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అస్తవ్యస్థ విధానాలతో గత ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రులను భ్రష్టు పట్టించిందని, తద్వారా ప్రజల్లో నమ్మకం సన్నగిల్లిందని సీఎం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మళ్లీ నమ్మకం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. సమీక్షలో చంద్రబాబు మాట్లాడుతూ....“ప్రభుత్వం తరపున యాప్ రూపొందించి హెల్త్ కార్డు ద్వారా ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి సంబంధించిన వివరాలు పొందుపరచాలి. ఆసుపత్రి రోగికి అందించే వైద్య సేవలు, ఎక్విప్ మెంట్, ఇచ్చే మెడిసిన్ వివరాలు కూడా ఉండాలి. ఇలా చేయడం వల్ల ఆసుపత్రి పనితీరు ఎలా ఉందో తెలుస్తుంది. రాష్ట్రంలో కిడ్నీ బాధితులు ఎంత మంది ఉన్నారో మండలాల వారీగా వివరాలు సేకరించాలి. కిడ్నీ సమస్య కారణాలపై అధ్యయనం చేయాలి. కిడ్నీ వ్యాధులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న నీటి సదుపాయంపైనా లోతైన అధ్యయనం చేయాలి. గతంలో ఉద్దానంలో పూర్తిస్థాయిలో రీసెర్చ్ చేయడం వల్లే పూర్తిస్థాయిలో సమస్యను గుర్తించగలిగాం. ఉద్దానంలాగే ఇప్పుడు మరికొన్ని ప్రాంతాల్లో కిడ్నీ సమస్యలు తలెత్తుతున్నాయి. పేదలకు అందుబాటులో ఉండేలా సిటీ స్కాన్ సర్వీసెస్ ను ముందుగా అన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయాలి. ప్రి ల్యాబ్ టెస్ట్ ల అనంతరం పేషెంట్లకు సరైన విధానంలో మెడిసిన్ ఇవ్వగలిగితే 50 శాతం కంట్రోల్ చేయొచ్చు. రోగులకు డైట్ ప్లాన్, న్యూట్రిషన్ పై అవగాహన కల్పించగలిగితే వ్యాధుల నుండి కాపాడవచ్చు. రాష్ట్రంలో టీబీ రోగులు ఎంతమంది ఉన్నారో సమగ్ర అధ్యయనం చేసి వారికి కంటిన్యూగా మెడిసిన్ అందించాలి. ఆసుపత్రులలో ప్రసవం తర్వాత శిశువుల మిస్సింగ్ కేసులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...మిస్సింగ్ కేసులు వస్తే అధికారులపై చర్యలు తప్పవు. ఎన్టీఆర్ బేబీ కిట్స్ ను మళ్లీ తల్లులకు అందించాలి. బేబీలకు అవసరమైన సామాగ్రిని కిట్స్ ద్వారా అందించాలి. ప్రతి స్కూలులో పిల్లలకు కంటి పరీక్షలు చేసిన తర్వాత ఏం యాక్షన్ తీసుకున్నారో రిపోర్టు చేయాలి. టెలీ మెడిసిన్ కు గతంలో వరల్డ్ బ్యాంకు నుండి రూ.2,300 కోట్లు నిధులు తీసుకొచ్చాం. కార్పొరేట్ లెవల్లో సేవలు అందించాలని నిర్ణయించాం. గ్రామాల్లో ఉండేవారికి టెలీ మెడిసిన్ ద్వారా మంచి డాక్టర్లతో అందించాలని నిర్ణయించాం. కానీ దాన్ని గత ప్రభుత్వం సరిగా అమలు చేయలేదు. టెలీ మెడిసిన్ పై ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలు అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేసేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలి. అంగవైకల్యంతో బాధపడేవారికి వివిధ రూపాల్లో పెన్షన్ అందిస్తున్నాం. సదరం ఫేక్ సర్టిఫికేట్ల జారీపై చర్యలు తీసుకోవాలి. ఈ అంశంపై పూర్తిస్థాయిలో సమాచారం కోసం పంచాయతీ రాజ్ శాఖతో కలిసి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలి' అని సీఎం అన్నారు.

డోలీ మోతలు కనిపించకూడదు..'ఫీడర్ అంబులెన్స్ కు సాధారణ అంబులెన్స్ కు కనెక్టివిటీ పెంచాలి. డోలీతో ఇంకా మోసుకొస్తున్న సందర్భాలు కనబడుతున్నాయి. డోలీ మోతలు మళ్లీ రిపీట్ అయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాం. ఫీడర్ అంబులెన్స్ లు వెళ్లగలిగినప్పటికీ సాధ్యంకాదని నిర్లక్ష్యం వహిస్తే నేరుగా నేనే ఆ ప్రాంతాన్ని సందర్శిస్తా. 104 అంబులెన్సుల పట్ల ప్రజల్లో సంతృప్తి ఉందా లేదా అన్నది ముఖ్యం. ఏదో వెళ్లి కొన్ని టెస్టులు చేసి వచ్చి మొత్తం పరిష్కరించామని చెప్పడం సరికాదు... ప్రజల సంతృప్తిపై ఆరా తీయాలి. ఆసుపత్రుల్లో చనిపోయిన వారి దేహాలను ఇంటికి చేర్చాలన్న ఉద్దేశంతో గతంలో మహాప్రస్థానం అంబులెన్స్ లను తీసుకొచ్చాం...వాటిని కూడా మరుగున పెట్టారు.

వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో కొరియా పెట్టుబడులు

- బిజినెస్ రౌండ్‌టేబుల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పిలుపునకు టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలత

హైదరాబాద్,ఆగష్టు 12 (వార్తాప్రభ) :వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి వ్యక్తం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో ఈమేరకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. ఈక్రమంలోనే కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతోపాటు ప్రపంచ స్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. యంగాన్ కార్పొరేషన్ చైర్మన్ కియాక్ సంగ్ కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సాయంగ్ జూ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా సమావేశంలో ఉన్నారు.

నెలరోజుల్లో కృష్ణమ్మ హారతి పున:ప్రారంభం

- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

అమరావతి,ఆగష్టు 12 (వార్తాప్రభ) : గోదావరి-కృష్ణా సంగమ ప్రాంతమైన పవిత్ర సంఘమం(ఇబ్రహీంపట్నం) ఫెర్రీ వద్ద నెలరోజుల్లోగా కృష్ణమ్మ హారతి కార్యక్రమాన్ని పున:ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.ఈమేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో కృష్ణమ్మ హారతి కార్యక్రమం పున:ప్రారంభానికి సంబంధించి ఏర్పాటైన మంత్రుల బృందం(జిఓఎం)సమావేశం మంత్రి అధ్యక్ష తన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ గతంలో సియం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పవిత్ర సంఘమం వద్ద కృష్ణమ్మ హారతిని ఒక పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమంగా నిత్యం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.అయితే గత ఐదేళ్ళ కాలంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మరలా కృష్ణమ్మహారతిని నెల రోజుల్లోగా పున:ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కావున కృష్ణమ్మ హారతి నిర్వహణకు గాను పవిత్ర సంఘమం-ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద అవసరమైన కనీస మౌలిక సదుపాయాలైన రహదార్లు,విద్యుత్,బస్సు రవాణా,పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలను పూర్తి స్థాయిలో పునరుద్దరించేందుకు సంబంధిత శాఖల అధికారులు యుద్ద ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని చెప్పారు.ముఖ్యంగా ఎన్టిఆర్ జిల్లా యంత్రాంగం,జలవనరులు,సిఆర్డిఏ,దేవాదాయశాఖ,దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం,పోలీస్, ట్రాన్స్కో,మున్సిపల్ తదితర శాఖల అధికారులు వారి స్థాయిలో సమన్వయ సమావేశం నిర్వహించుకుని తగు చర్యలు చేపట్టాలన్ని మంత్రి ఆదేశించారు. రానున్న రోజుల్లో పవిత్ర సంఘం వద్ద కేవలం కృష్ణమ్మ హారతికే పరిమితం కాకుండా ఆప్రాంతాన్ని ఒక పవిత్ర ఆధ్యాత్మిక మరియు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆదిశగా తగిన చర్యలు తీసుకోనున్నట్లు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించి ఏర్పాటైన మంత్రుల కమిటీ తొలి సమావేశం జరిగిందని అధికారుల స్థాయిలోను,జిల్లా యంత్రాంగం స్థాయిలోను సంబంధిత శాఖల అధికారులతో మరిన్ని సమావేశాలు నిర్వహించి త్వరిత గతిన కృష్ణమ్మ హారతిని పున:ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాజమహేంద్రవరంలో గోదావరి హారతి ప్రస్తుతం కొనసాగుతోందని దానిని మరింత పటిష్టవంతంగా నిర్వహించేందుకు కూడా త్వరలో చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కె.పార్థసారధి మాట్లాడుతూ కృష్ణమ్మ హారతి అనేది ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని దానిని నెలరోజుల్లోగా పున:ప్రారంభించేందుకు చర్యలు తీసుకోడం జరుగుతుందని తెలిపారు. అక్కడ టిటిడి లేదా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఒక దేవాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆప్రాంతాన్ని రాష్ట్రానికే ఒక ప్రముఖ పర్యాటక,ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని సూచించారు.అక్కడకు వచ్చే పర్యాటకులు,భక్తులు తదితరులకు తగిన భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని ఆదిశగా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.కృష్ణమ్మ హారతి కార్యక్రమాన్ని పునరుద్దరించడంతో పాటు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కృష్ణానది పరివాహక ప్రాంతంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక ఫ్యాకేజి టూర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పార్థసారధి సూచించారు. దేవాదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ 2016 నుండి పవిత్ర సంఘమం వద్ద కృష్ణమ్మ హారతి నిర్వహించబడేదని కొవిడ్ అనంతరం నిర్వహించలేదని చెప్పారు. దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం వద్ద ప్రతి రోజు నిత్య జలహారతిని దేవస్థానం నిర్వహిస్తోందని తెలిపారు.మరలా కృష్ణమ్మ హారతి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినందును అందుకు సంబంధించిన ఏర్పాట్లను యుద్ద ప్రాతిపదికన చేపట్టాల్సి ఉందని కావున సంబంధిత శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లపై త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఎన్టిఆర్ జిల్లా కలక్టర్ సృజన మాట్లాడుతూ ఇప్పటికే పవిత్ర సంఘమం,ఇబ్రహీం పట్నం ఫెర్రీవద్ద జంగిల్ క్లియరెన్సు పనులను చేపట్టడం జరిగిందని చెప్పారు.విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఇఓ రామారావు మట్లాడుతూ కృష్ణమ్మ హారతి నిర్వహణకు 6పంట్లు,10 సెట్ల హరతులు అవసరం ఉందని చెప్పారు.అదే విధంగా మంచి సౌండ్ సిస్టమ్ తోపాటు 13 మంది అర్చకులు వారికి సహయకులుగా మరో 20 మంది సిబ్బంది అవసరం ఉందని అన్నారు.ఇంకా పోలీస్,సిఆర్డిఏ, ట్రాన్స్కో,ఐఅండ్ పిఆర్,అగ్నిమాపక, మున్సిపల్,పర్యాటక తదితర విభాగాల తరపున చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులు వివరించారు. ఇంకా ఈసమావేశంలో డైరెక్టర్ ఫైర్ సర్వీసెస్ మురళి, విజయవాడ పశ్చిమ డిసిపి టి.హరికృష్ణ,ఇంకా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలుగు నాటక రంగాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ఆచంట

- భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

విజయవాడ, ఆగష్టు 12 (వార్తాప్రభ) : తెలుగు నాటక రంగానికి ప్రపంచ స్థాయిలో ఖ్యాతి తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి కీర్తిశేషులు ఆచంట వెంకటరత్నం నాయుడు అని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సోమవారం ఉదయం ప్రముఖ రంగస్థలం నటులు, రాష్ట్రపతి పురస్కార గ్రహీత, కళా రత్న, నటసార్వభౌమ, రంగస్థలం రారాజు కీర్తిశేషులు ఆచంట వెంకటరత్నం నాయుడు కాన్స విగ్రహాన్ని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం ప్రాంగణంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఆచంట వెంకటరత్నం నాయుడు కుమారుడు ఆచంట బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన సభలో వెంకయ్య నాయుడు మాట్లాడారు. తెలుగు పౌరాణిక పద్య నాటక రంగస్థలంపై ఐదు దశాబ్దాలకు పైగా తనదైన ముద్ర తో నటించి, బాసించి సోబిల్లిన రంగస్థల రారాజు వెంకటరత్నం నాయుడు అని అన్నారు. ఆటువంటి మహనీయుని జ్ఞాపకార్థం విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం గర్వంగా ఉందన్నారు. తెలుగు నేల ఉన్నంతకాలం ఆచంట ఖ్యాతి ఇనుమడింప చేస్తూనే ఉంటుందన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆచంట వెంకటరత్నం నాయుడు లాంటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన మహనీయులు మన మధ్య లేకపోవడం బాధాకరంగా ఉన్న ఆయన జ్ఞాపకాలు, కళా రంగానికి ఆయన చేసిన సేవలు కృషి మరువలేని అన్నారు. తెలుగు నాటక రంగం చిరస్థాయిగా నిలిచిపోతుందంటే ఆచంట వంటి మహనీయుల కృషివల్లేనని అన్నారు. సభాధ్యక్షులు, అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కళామతల్లి ముద్దుబిడ్డ ఆచంట వెంకటరత్నం నాయుడు తెలుగు జాతి ఉన్నంత కాలం గుర్తిండిపోతారన్నారు. ఏ పాతనైనా అవలీలగా పోషించగలిగిన ఆచంట వంటి రంగస్థలం నటులను గుర్తుంచుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ఆచంట బాలాజీ నాయుడు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇంత మహోన్నత కార్యక్రమం జరగలేదని, ఇలాంటి కార్యక్రమాలు ఇకపై తరచుగా జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాబంధు, వ్యాపారవేత్త బడేటి ధర్మారావు,కళాపోషకులు దాసరి రాము, రోడ్ సేఫ్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు ఎన్వీవో సభ్యులు బేతు రామమోహనరావు, నాటక రంగ ప్రముఖులు బొబ్బిళ్ళ పాటి వెంకట కృష్ణ సాయి, వ్యాసకర్త, తెలుగు నాటక రంగ వైభవం నూలు సాంబశివరావు, గుడివాడ కళాకారుల సంఘం అధ్యక్షులు బి రామ్మోహన్ రెడ్డి, రావి వెంకట్, అంబటి మధుమోహన కృష్ణ, గోళ్ల నారాయణరావు, వేముల హజార్తయ్య గుప్తా, ఆచంట బాలాజీ నాయుడు, బోజ్జా గౌరీ శంకర్, పి హరిత కుమారి, కంది గంగాధరరావు, పివిఎల్ నరసింహం, బొమ్మ రెడ్డి రవి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళా రంగంలో విశేష సేవలు అందిస్తున్న పలువురు కళాకారుల, కళ పోషకులను సత్కరించారు. శ్రీకృష్ణ రాయబారం, చింతామణి, సత్య హరిచంద్ర నాటకాలను ప్రదర్శించారు.

రెవిన్యూ సదస్సులకు ఆర్ పి సిసోడియా

- విజయనగరం, విశాఖలలో నాలుగు రోజుల పర్యటన

అమరావతి, ఆగష్టు 12 (వార్తాప్రభ) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెవిన్యూ సదస్సులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవిన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు) ఆర్ పి సిసోడియా స్వయంగా హాజరవుతున్నారు. పదహేనవతేదీ సాయంత్రానికి విశాఖపట్నం చేరుకుని, 16వ తేదీ ఉదయం విజయనగరం వెళతారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలోనే అందుబాటులో ఉండి అక్కడి రెవిన్యూ సదస్సులను అకస్మికంగా సందర్శిస్తారు. కనీసం సాయంత్రం లోపు రెండు, మూడు సదస్సులకు హాజరుకావాలని సిసోడియాను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. తిరిగి రాత్రికి విశాఖపట్నం చేరుకుని 17వ తేదీ ఉదయం నుండి సాయంత్రం వరకు విశాఖపట్నంలో బస చేస్తారు. స్థానికంగా ఉన్న శాసనమండలి ఎన్నికల కోడ్ ను దృష్టిలో ఉంచుకుని రెవిన్యూ సదస్సులకు నేరుగా హాజరు కాకూడదని నిర్ణయించుకున్నారు. అయితే విశాఖపట్నం కలెక్టరేట్ తో సహా స్థానిక రెవిన్యూ కార్యాలయాలను సందర్శించి ప్రభుత్వ ప్రాధాన్యతలపై అధికారులతో సమీక్ష అవుతారు. మదనపల్లి సంఘటన నేపధ్యంలో అయా కార్యాలయాలలో రెవిన్యూ దస్త్రాల భద్రతపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. 18వ తేదీ ఉదయం విశాఖపట్నం నుండి రోడ్డు మార్గంలో బయలు దేరి విజయవాడ చేరుకుంటారు.

ధాన్యం బకాయిలు విడుదల చేసినందుకు రైతుల హర్షాతిరేకాలు

- దారి పొడవునా మనోహర్ కి ఘన స్వాగతాలు

కోనసీమ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : ఉభయ గోదావరి జిల్లాల పర్యటనలో ఉన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి అడుగడుగునా జనసేన శ్రేణులు, రైతులు ఘన స్వాగతం పలుకుతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలు విడుదల చేసినందుకు రైతులు మనోహర్ కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ధాన్యం సొమ్ము కోసం నెలల తరబడి వేచి చూసే పరిస్థితి రాకుండా చూస్తామని మనోహర్ భరోసా ఇచ్చారు. ఏలూరు నుంచి అమలాపురం మార్గం మధ్యలో కోనసీమ ముఖద్వారం రావులపాలెం, కొత్తపేట, అవిడి, ముక్కామల తదితర ప్రాంతాల్లో మనోహర్ కి పూల వర్షంతో స్వాగతం పలికారు. ఈతకోట దగ్గర బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, గిడ్డి సత్యనారాయణ, దేవ వర ప్రసాద్, వేగుళ్ల జోగేశ్వర రావు, జనసేన నేతలు బండారు శ్రీనివాస్, వేగుళ్ల లీలాకృష్ణ, పోలిశెట్టి చంద్ర శేఖర్ తదితరులు నాదెండ్ల మనోహర్ కి స్వాగతం పలికారు

చేనేత వస్త్రాల గరిష్ట విక్రయాలే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ప్రదర్శనలు

- రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

విజయవాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : చేనేత వస్త్రాల గరిష్ట విక్రయాలే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. నగరంలోని మారిస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత ప్రదర్శనను సోమవారం ఆమె సందర్శించారు. ప్రదర్శనలో ప్రతి స్టాల్ వద్దకు వెళ్లిన మంత్రి నేతన్నలను పలుకరించారు. ఏయే రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేశారు.. రోజూ ఎంత మేర అమ్మకాలు అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరులతో మాట్లాడుతూ ఈ వస్త్ర ప్రదర్శన ఈ నెల 20 తేదీ వరకు నిర్వహించాలని తొలుత నిర్ణయించామని, ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఎగ్జిబిషన్ ను మరో వారం రోజుల పాటు పొడిగించనున్నట్లు మంత్రి తెలిపారు. చేనేత వస్త్రాల అమ్మకాల్లో దళారుల ప్రమేయం లేకుండా, నేతన్నల కుమేలు కలగజేయాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నేతన్నలకు శిక్షణ ఇచ్చి ఈ కామర్స్ లో చేనేత వస్త్రాలు విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేతన్నలకు 365 రోజులు పని కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వస్త్ర ప్రదర్శనను పరిశీలించడానికి మంత్రి సవిత ఆప్కో స్టాల్ దగ్గర 2 చీరలు, చీరాల స్టాల్ దగ్గర డ్రెస్ మెటీరియల్ కొనుగోలు చేశారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు. వస్త్ర ప్రదర్శనకు వచ్చిన కొనుగోలు దారులతో మంత్రి సవిత ముచ్చటించారు.

వార్తాప్రభ - పంచాంగం

13-8-2024 మంగళవారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : అష్టమి ప.9.32 వరకు
నక్షత్రం : విశాఖ ప.10.44 వరకు
వర్జ్యం : ప.2.59 నుండి 4.41 వరకు
దుర్ముహూర్తం : ప.8.19 నుండి 9.10 వరకు
రా.11.00ల - 11.51 వరకు
రాహుకాలం : ప.3.18 - 4.53 వరకు
మంచి సమయం : లేదు
సూర్యోదయం : 5.47కి
సూర్యాస్తమయం : 6.28కి

వార్తాప్రభ
తెలుగు దినపత్రిక

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

క్లాసిఫైడ్స్

మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు

వార్తాప్రభ - రాశిఫలాలు

12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాల ను ఇప్పుడు తెలుసుకుందాం...

మేష రాశి ఫలితాలు.. ఈ రాశి వారిలో వ్యాపారులకు మంచి ఫలితాలొ స్తాయి. ఆదాయ పరంగా మీకు కొత్త అవకాశాలొస్తాయి. మీరు ఏదైనా కొత్త పనిని ప్రారంభించాలనుకుంటే, మీ జీవిత భాగస్వామి నుండి మీకు మద్దతు లభిస్తుంది.

వృషభ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారిలో రాజకీయ రంగంలో ఉండే వారు మంచి విజయాలు సాధించే అవకాశం ఉంది. మీకు ప్రజల మద్దతు కూడా లభిస్తుంది. ఈరోజు మీ కుటుంబంలో కొన్ని శుభకార్యాలు జరుగుతాయి.

మిధున రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు పని పట్ల నిర్లక్ష్యంగా ఉండకండి, సకాలంలో మీరు పనులన్నీ పూర్తి చేయాలి. ఈరోజు విద్యార్థులు విద్యారంగంలో ఏ పోటీలోనైనా విజయం సాధించడంతో చాలా ఆనందంగా ఉంటుంది.

కర్కాటక రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు జీవనోపాధి రంగంలో పనిచేసే వ్యక్తులు ఈరోజు విజయం సాధిస్తారు. మీకు కొత్త అవకాశాలు వస్తాయి. మీరు వ్యాపారంలో వివేకంతో పని చేయాలి. లేదంటే మీరు కొంత నష్టపోవచ్చు.

సింహ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు కుటుంబ సభ్యుల మద్దతుతో కొత్త ఆదాయ వనరులను పొందుతారు. మీ సంపద పెరుగుతుంది. మీరు పార్ట్‌టైమ్ జాబ్ చేయాలనే ఆలోచనలో ఉంటే, మీరు దాని కోసం సమయాన్ని కనుగొనగలరు.

కన్య రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు ప్రభుత్వ ఉద్యోగాలతో సంబంధం ఉన్న వ్యక్తులు ప్రమోషన్ పొందొచ్చు. ఇది వారికి సంతోషాన్ని కలిగిస్తుంది. మీరు వ్యాపారానికి సంబంధించి కొంత దూరం ప్రయాణించాల్సి ఉంటుంది.

తులా రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మీ కుటుంబంలో కొన్ని శుభకార్యాలు జరగొచ్చు. ఇది కుటుంబ సభ్యుల ఆనందాన్ని పెంచుతుంది. మీరు వ్యాపారంలో తల్లిదండ్రుల నుండి మద్దతు పొందుతారు.

వృశ్చిక రాశి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు కొన్ని పనుల గురించి ఆందోళన చెందు తారు. మీ ఆదాయం, ఖర్చుల మధ్య బ్యాలెన్స్ కాపాడుకోవాలి. లేకపోతే భవిష్యత్తులో కొంత సంక్షోభం తలెత్తొచ్చు. ఈరోజు సోదరుల నుండి మంచి వివాహ ప్రతిపాదనలు వస్తాయి.

ధనస్సు రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారిలో వ్యాపారులకు మంచి లాభాలు రావొచ్చు. అయితే ఆర్థిక పరంగా అంతగా ప్రయోజనాలు ఉండకపోవచ్చు. అన్ని పనులు ప్రణాళిక ప్రకారం చేయాలి. బంధువులలో మీరు ఎవరికైనా అప్పు ఇచ్చినట్లయితే, మీరు దానిని ఈరోజే తిరిగి పొందొచ్చు

మకర రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు పెండింగ్ పనులన్నీ సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుంది. దీని కోసం మరింత కష్టపడాలి. మీ కుటుంబ వాతావరణం ఇతర రోజుల కంటే ఈరోజు ప్రశాంతంగా ఉంటుంది. మీ తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందుతారు.

కుంభ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారిలో విద్యార్థులు ఉన్నత విద్యకు మార్గం సుగమం చేసుకుంటారు. విదేశాల్లో ఉద్యోగాలు చేసే వారికి ఈరోజు మంచిగా ఉంటుంది. మీ ప్రేమ జీవితంలో కొత్త ప్రారంభం ఉంటుంది. మీ సంబంధం కూడా బలపడుతుంది.

మీన రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు వైవాహిక జీవితంలో సంతోషంగా ఉంటుంది. ఈరోజు మీ సంబంధాన్ని కొనసాగించాల్సి వస్తే, జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే భవిష్యత్తులో సంబంధం చెడిపోవచ్చు. పిల్లల పెళ్లికి ఈరోజు ఏదైనా ప్రతిపాదన వస్తే అంగీకరించొచ్చు.

CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ ఆఫ్ నర్సింగ్ సద్గురు
స్కూల్ ఆఫ్ నర్సింగ్
కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహెబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట
విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పియు, అల్యుమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

వర్గీకరణ తీర్పును వెనక్కి తీసుకోవాలి

- పీవీ రావు మాల మహానాడు జెపసి డిమాండు

అమలాపురం,ఆగష్టు 12 (వార్తాప్రభ) : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పీవీ రావు మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగిన మాల మృత వీరుల సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ సమావే శంలో పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు మాట్లాడుతూ గత 27 సంవత్సరాల క్రితం ఆగస్టు 11వ తేదీన ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన వర్గీకరణ పై జరిగిన పోరాటంలో ఎంతోమంది వీరులు అసువులు బాసారని అన్నారు. అదేవిధంగా నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లు కలిసి వర్గీకరణ పేరుతో కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, వర్గీకరణ పై పోరాటాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగను పావులా వాడుకుంటున్నారని అన్నారు, వర్గీకరణ అంశాన్ని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగాన్ని విరుద్ధంగా ఉందని,ఈ తీర్పు చెల్లదని అన్నారు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తామనడం రాజ్యాంగాన్ని కాలరాస్తున్నట్టు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు, వర్గీకరణ అనేది జనాభా ప్రాతిపదికన చేయాలని జనగణన లేకుండా గాలి మాటలతో వర్గీకరణ చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రాజ్యాంగంలో లేని అంశాన్ని తీసుకువచ్చి క్రిమిలేయర్ చట్టం చేస్తామన్నడం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కూలద్రోయాలనే కేంద్ర ప్రభుత్వం చూడడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు, వర్గీకరణ పేరుతో రిజర్వేషన్లకు గండి కొట్టేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, రాబోయే రోజుల్లో జరిగే పరిణామాలు పై దళితులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా దశల వారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని ఆగస్టు 21 తేదీన జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా ఈ వర్గీకరణ అంశాన్ని పై సుప్రీంకోర్టులో రీయాపీటీషన్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి వేస్తామని తెలిపారు. అదేవిధంగా రిజర్వేషన్ శాతం పెంచాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే భర్తీ చేయాలని, మరికొన్ని డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, మాల మహానాడు జాతీయ నాయకులు పండు అశోక్ కుమార్, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ కారెం శివాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు మాల మహానాడు నాయకులు జగడం సత్యనారాయణ, ఎం ఏ కే భీమారావు, మాల మహానాడు నాయకులు ఉండ్రు బాబ్జి, జల్లి శ్రీనివాస్, పోతుల నాగరాజు, గిడ్డ వెంకటేశ్వరరావు, పెయ్యల పరుశురాముడు,ఉండ్రు వెంకటేశ్వరరావు, చింతా రామకృష్ణ,చీకురుమెల్లి కిరణ్ కుమార్,రాములు,పెయ్యల శ్రీనివాసరావు, సీనియర్ అడ్వకేట్ ఐఎన్ మల్లేశ్వరరావు, మరియు బొంతు రమణ, దేవిడ్ అంబేద్కర్ గెద్దాడ బుద్దరాజు సర్పంచులు ఎంపీటీసీలు తెలంగాణ మరియు వివిధ జిల్లాల నుంచి వచ్చిన మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

నూతన తాసిల్దార్ ను సన్మానించిన కనుకవీడు పేట డీలర్లు

నందవరం,ఆగష్టు 12 (వార్తాప్రభ) : నందవరం మండల పరిధిలోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కనకవీడు పేట గ్రామాలు టీడీపీ నాయకులు సోమవారం నూతన తాసిల్దార్ కే ,శ్రీనివాసులు ను పూలమాలతో సన్మానించారు టిడిపి నాయకులు కనుక వీడు డబ్బా ఈరన్న పేట సామెల్ తెలియజేశారు నూతన తాసిల్దార్ కే, శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తెలపాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఇర్మియ టిడిపి నాయకులు ఉరుకుందు. రాముడు. వెంకటేష్. ఈరన్న.చంద్ర.రమేష్.తిమ్మప్ప.బిటి నాయుడు ఎస్సీ డీలర్ దుబ్బన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ప్రతిభా సేవరత్న జాతీయ అవార్డు అందుకున్న డా॥ కొల్లూరి చిన్నా

- ఏపీ ఆర్యవైశ్యల్లో ఒకే ఒక్కడు

పెడన,ఆగష్టు 12 (వార్తాప్రభ) : పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరో అరుదైన గౌరవం దక్కింది భారతదేశ మాజీ రాష్ట్రపతి ఏ పీ జే అబ్దుల్ కలాం ప్రతిభ సేవారత్న జాతీయ అవార్డు అందుకున్నారు. విశాఖపట్నం కి చెందిన ప్రతిభ క్రీడా అండ్ సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించి 24 సంవత్సరములు అయిన సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పౌర గ్రంథాలయంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రతిభ క్రీడా అండ్ సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి అడవి రాజు విశాఖ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ హైకోర్టు న్యాయవాది ఎస్ ఎస్ ఎస్ రాజు ఆంధ్ర, తెలంగాణ కార్మిక హక్కుల పరిరక్షణ వర్కింగ్ కమిటీ చైర్మన్ డా. ఆకుల గణేష్, కార్యదర్శి జాతీయ జర్నలిస్టు సంఘం గంట్ల శ్రీనుబాబు తదితరులు ఏ పీ జే అబ్దుల్ కలాం ప్రతిభ సేవారత్న జాతీయ అవార్డు ను డా. కొల్లూరి చిన్నా కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిభ క్రీడా అండ్ సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి అడవి రాజు మాట్లాడుతూ డా. కొల్లూరి చిన్నా నాలుగు దశాబ్దాల పైబడి పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన చేసిన నిస్వార్థ సేవలను గుర్తించి ఏ పీ జే అబ్దుల్ కలాం ప్రతిభ సేవా రత్న జాతీయ అవార్డును అందజేశామన్నారు. డా. కొల్లూరి చిన్నా పేద ప్రజలకు అందించిన సేవలు వెలకట్టలేమని ఈరోజు నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సేవా రంగంలో ఏ పీ జే అబ్దుల్ కలాం ప్రతిభ సేవా రత్న జాతీయ అవార్డును అందుకున్న డా. కొల్లూరి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ఒకే ఒక్కడు అని ప్రశంసించారు. ఈ సందర్భంగా తనకు ఏ పీ జే అబ్దుల్ కలాం ప్రతిభ సేవా రత్న జాతీయ అవార్డును అందజేసిన నిర్వాహకులకు డా. కొల్లూరి చిన్నా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కి చెందిన పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసీపీ పెద్దలు

విస్సన్నపేట,ఆగష్టు 12 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని వైసీపీ కుటుంబ సభ్యురాలు బొల్లారెడ్డి సామ్రాజ్యం ఇటీవల శివఐక్యం చెందటంతో నియోజకవర్గంలోని వైసిపి నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో విసన్నపేట జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, తిరువూరు జడ్పిటిసి రామచంద్ర రెడ్డి, ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా చలసాని శ్రీనివాసరావు సోమవారం నూతన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన చిత్రం
-గన్నవరం,ఆగష్టు 12 (వార్తాప్రభ) :

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.
-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ

జీవవైవిధ్య పరిరక్షణతో మానవ మనుగడ సాధ్యం

కాకినాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : జీవవైవిధ్య పరిరక్షణతో మానవ మనుగడ సాధ్యమని జోహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.వి.ఎస్.జె మురళీకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి మరయు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జేఎన్టీయూ సెనేట్ హాల్, జి.ఎన్.టి.యు, కాకినాడ నందు ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు వక్తృత్వం,డిబేట్, లఘు చిత్రాల పోటీలను సోమవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి 208 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జోహార్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ కె.వి.ఎస్.జి మురళీకృష్ణ మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణతోనే మానవాళి మనుగడకూడా సాధ్యమని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మొక్కలు నాటడం జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ప్రాంతీయ సమన్వయకర్త సత్య ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు జీవవైవిధ్యం పట్ల అవగాహన కల్పించడానికి ఇటువంటి పోటీలు సహకరిస్తాయని అన్నారు. జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జీవవైవిధ్యం మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పిల్లలకు చక్కటి అవకాశాన్ని కల్పించిన జీవవైవిధ్య మండలి పాఠశాల విద్యాశాఖకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కె.వి.కె మహేశ్వరరావు, క్లస్టర్ కోఆర్డినేటర్లు కె.కిరణ్ కుమారి, ఎన్.వీరభద్రరావు,కె.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరీసా జాతీయ అవార్డును అందుకున్న కొమ్మన తాతారావు

కాకినాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : ప్రఖ్యాత కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్,ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కాకినాడ సిటీ మాజీ అధ్యక్షులు ఫెడరేషన్ నెంబర్ కొమ్మన తాతారావు ను ప్రతిష్టాత్మక మదర్ థెరిసా జాతీయ అవార్డు తో సత్కరించారు కోవిడ్ 19 మహమ్మారి సమయంలో తాతారావు చేసిన నిస్వార్థ సేవను గుర్తించి శ్రీ ఫౌండేషన్ అందించే ఈ అవార్డు మంచి పనులను ప్రోత్సహించడం మరియు ఇతరులకు సహాయం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పిన అతను అవార్డు అందుకున్నందుకున్నారు తాతారావు ది పి.ఎం.పి అసోసియేషన్, ఇతర స్వచ్ఛంద సంస్థలు ద్వారా కోవిడ్ మహమ్మారి సమయంలో వివిధ కార్యక్రమాలలో నాతో పాటు చురుకుగా పాల్గొన్న అనేక సేవా కార్యక్రమాలకు హాజరైన శ్రీ ఫౌండేషన్ సభ్యులకు అవార్డు గ్రహీతలకు వారి కుటుంబ సభ్యులకు నాకు సహకరించిన తోటి మిత్రులు గ్రామీణ వైద్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు

"ఎస్ బి ఏ అసోసియేట్స్" టాక్స్ అడ్వైజర్ అండ్ అకౌంటింగ్ సర్వీసెస్ ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్

నిజాంపేట్ ఆగస్టు 12 (వార్తాప్రభ) : నిజాంపేట్ 7వ డివిజన్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఎం రమేష్. ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ""ఎస్ బి ఏ అసోసియేట్స్" టాక్స్ అడ్వైజర్ , అకౌంటింగ్ సర్వీసెస్ నూతన కార్యాలయాన్ని ముఖ్య అతిధిగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అకౌంటింగ్, టాక్స్ ఫైలింగ్, జిఎస్టి ఫైలింగ్ సర్వీసెస్ పాత్ర ఎంతో గొప్పదని మంచి సర్వీసును ప్రజలకు అందించి మంచి పేరును గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ ప్రెసిడెంట్ కృష్ణ, పూర్ణ, రాజేష్, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహా,పవన్,బేతపూడి రాజు, తిరుపతి, కాలనీ వాసులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ, రేణుక ఎల్లమ్మ విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 12 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,గాజులరామారం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ, రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో నిర్వహిస్తున్న విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమానికి రావాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం, విజయ్, జ్ఞానేశ్వర్, కిరణ్, రవి,వెంకటస్వామి,గిరి,కృష్ణ,గోపాల్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

మన జెండా మన దేశ ప్రతిష్ట ప్రతి ఇంటిపై ఎగరాలి.

-హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీలో బిజెపి నేత రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి,ఆగస్టు 12 (వార్తాప్రభ):ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్, నానక్ రామ్ గూడా గ్రామంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ లో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మరియు బీజేపీ శ్రేణులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తై 78 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ మన దేశం మన జెండా నినాదంతో ప్రతి ఇంటిపై మన దేశ గౌరవం,మన జెండా ఎగరాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో రూపొందించారని అన్నారు, మన దేశంలోని ప్రతి పౌరుడు మన జాతీయ జెండాను మొబైల్ వాట్స్ అప్ స్టేటస్ లలో,ఫేస్బుక్ ,ఇన్స్టాగ్రాం ,ఎక్స్ మరియు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లలో జాతీయ జెండాను ప్రమోట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వసంత్ యాదవ్,హనుమంత్ నాయక్, మీన్ లాల్,వరలక్ష్మి,శివాసింగ్, వినితా సింగ్,గోపాల్,కిషన్ , రంజిత్,సీతా,కవితా భాయి, సంకేశ్,బబ్లూ,నరసింహ, ప్రకాష్, మరియు స్థానిక నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జై భవాని టిఫిన్ సెంటర్ ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 12 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జై భవాని టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవానికి సోమవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి టిఫిన్ సెంటర్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులకు శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. అందుబాటు ధరల్లో, నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు రామ్, వారి కుటుంబ సభ్యులు, రిపోర్టర్ రాజు, నాయకులు బుచ్చిరెడ్డి, నేమూరి రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అధృశ్యమైన విద్యార్థుల ఆచూకీ లభ్యం'.

ఎల్బీనగర్,/ఆగస్టు 12 (వార్తాప్రభ ప్రతినిధి)::అదృశ్యమైన ఇద్దరు విద్యార్థుల కథ సుఖాంతమైంది.మాడ్గుల మండలం కొత్త బ్రాహ్మణపల్లి లోని సెయింట్ గైతాన్ స్కూల్ హాస్టల్ కు చెందిన ఆకాశ్,రాజవీర్ ల శని,ఆదివారం సెలవు దినం కావడంతో పేరెంట్స్ రాలేదని మనస్తాపం చెంది సోమవారం వేకువజామున గోడదూకి పారిపోయారు.వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా పెట్రోలింగ్ సిబ్బంది కానిస్టేబుల్స్ రోషనప్ప,రషేద్ ఖాన్ లు కొద్ది సమయం వ్యవధిలోనే చాకచక్యంగా వ్యవహరించి పట్టుకొని తల్లిదండ్రుల సమక్షంలో హాస్టల్ వార్డెన్ కు అప్పగించారు. కడ్తాల్ పిఎస్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ కానిస్టేబుల్ లను అభినందించారు.

మహిళల కోసం విద్యుత్ ఆటో డ్రైవర్ శిక్షణ ప్రారంభం

ప్రారంభించిన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్ పర్సన్ బంద్రు శోభారాణి, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వెస్లీ

కూకట్ వల్లి, ఆగస్టు 12 (వార్తాప్రభ):తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం లో 100 మంది మహిళలకు విద్యుత్ ఆటో డ్రైవింగ్ శిక్షణను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆర్థికంగా వెనుకబడిన మహిళలను వ్యావహారిక శిక్షణ ద్వారా సాధికారత కల్పించే లక్ష్యంతో నిర్వహించబడుతోంది. మొవో సోషియల్ ఇనిషియేటివ్స్ ఫౌండేషన్ మరియు ఈటీవో మోటార్స్ మద్దతుతో,ఈ శిక్షణా కార్యక్రమం తక్కువ ఆదాయ వర్గాల మహిళలకు విద్యుత్ ఆటోలను నడిపే నైపుణ్యాలను అందించడానికిరూపొందించబడింది. 6-8 వారాల శిక్షణలో డ్రైవర్ లైసెన్స్ పొందడంలో సహాయం చేస్తారు, మరియు ఈ కార్యక్రమం విద్యుత్ ఆటోలను లీజు-టు-ఓన్ మోడల్ ద్వారా సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది, తద్వారా ఆర్థిక స్వావలంబన సాధించవచ్చు.విద్యుత్ వాహన రంగంలో మహిళలను ఉద్యోగాలలోకి ఆకర్షించడానికి ఉద్దేశించిన "మూవింగ్ బౌండరీస్ - 2" ప్రచార విజయంపై ఈ కొత్త కార్యక్రమం ఆధారపడింది.ఈ శిక్షణా కార్యక్రమాన్ని బంద్రు శోభ రాణి మహిళా శిశు సంక్షేమ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. నిర్మలా కాంతి వెస్లీ, మోవో మరియు ఈటీవో మోటార్స్ మద్దతుతో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం ప్రాంగణంలో అధికారులతో ప్రారంభించారు.

జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేరెందుకు కృషి చేస్తా-శాసనసభ్యులు అరికెపూడి గాంధీ

శేరిలింగంవల్లి,ఆగస్టు 12 (వార్తాప్రభ): శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆదివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టి.యు.డబ్ల్యూ.జె) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని కోరారు. టి.యు.డబ్ల్యూ.జె రాష్ట్ర నాయకులు ఫైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్,జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో

ఎమ్మెల్యే తో సమావేశమై ఇళ్ల నిర్మాణం పై చర్చించారు.ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లి లో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో 2023లో 1 ఎకరం భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో గల 1 ఎకరం భూమిని శేరిలింగంపల్లి జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం నాటి రంగారెడ్డి కలెక్టర్ హరీష్ ప్రొసీడింగ్ నెంబర్ ఎల్ సి 1/2533/2023ని 2023వ సంవత్సరం సెప్టెంబర్ 19వ తేదీన జారీ చేశారని,స్థానిక రెవెన్యూ అధికారులు సైతం సర్వే,పంచనామా నిర్వహించి స్థలాన్ని అప్పగించారని తెలిపారు.తమకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు.జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని,భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో శేరిలింగంపల్లి టెంజు మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి,అధ్యక్షుడు పి.అమృత్ గౌడ్,ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్,కోశాధికారి లక్ష్మీనారాయణ,టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.కిషోర్ కుమార్,ప్రెస్ క్లబ్,టెంజు నాయకులు,జర్నలిస్టులు ఎల్లేష్,ఖదీర్,షకీల్,కె.రాజు, రాజేష్ గౌడ్,అనిల్ కుమార్ ముదిరాజ్,క్రిష్ణా సాగర్,శివ ముదిరాజ్,ప్రశాంత్ రెడ్డి, హేమంత్ రెడ్డి,యాదయ్య, ప్రభాకర్ రెడ్డి,దేవేందర్,సురేష్, యం.రాజు,ఆనంద్ గౌడ్,సత్యం,రామకృష్ణ,మల్లేష్,శ్రీనివాస్, రాజేష్,రాకేష్,భాస్కర్,అశోక్,కర్రబాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఈదులకుంట చెరువును కబ్జా నుండి కాపాడండి - సిపిఐ (ఎం)

శేరిలింగంపల్లి,ఆగస్టు 12 (వార్తాప్రభ):ఈదులకుంట చెరువును కబ్జానుండి కాపాడాలని కోరుతూ సీపీఐ(ఎం) శేరిలింగంపల్లి నాయకులు చల్లా శోభన్ (కార్యదర్శి),కొంగరి కృష్ణ,కె శ్రీనివాస్ హైడ్రా కమిషనర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి మండలం, ఖానామేట్ సర్వే నెంబర్ 7 లో (సర్కార్ భూమి) 6 ఎకరాల 5 గుంటల భూమి ఉంది,1954, 1955 ఖాస్రా పహాణి నుండి నేటి ధరణి వరకు కూడా రెవిన్యూ రికార్డుల్లో చెరువు, ప్రభుత్వ భూమి అని ఉంది.కానీ క్షేత్ర స్థాయిలో చెరువును కబ్జా చేసి మట్టితో పూడ్చారు తమ్మిడి చెరువు నుండి వచ్చే నాలా ఈదుల కుంట లోకి వస్తుంది కానీ కబ్జాదారులు ఈదుల కుంట లోకి నాలా రాకుండా అక్రమంగా మళ్లించి చెరువులోకి నీళ్లు రాకుండా చేశారు.కానీ వర్షాల వల్ల ఇప్పుడు చెరువు మళ్ళీ నీటితో నిలిచి ఉంది.ఆక్రమణదారులు ఇక్కడ చెరువు లేదు అని బుకాయిస్తూ నిర్మాణ పనులు చేస్తున్నారు.రెవెన్యూ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవటం లేదు.ఈ చెరువు వల్ల హైటెక్ సిటీ,మాదాపూర్ చుట్టుపక్కల భూగర్భ జలాలు పుష్కలంగా ఉండేవని,కానీ కబ్జా వల్ల భూగర్భ జలాలు దెబ్బతింటున్నాయన్నారు. వెంటనే స్పందించి చెరువును, విలువైన సర్కారు స్థలాన్ని కాపాడాలని కోరారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

అమ్మవారి దయతో తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలి

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,ఆగస్టు 12 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్ శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగను పురస్కరించుకొని నిర్వహించిన బోనాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అమ్మవారి దీవెనలతో పాడి పంటలతో రైతులు అభివృద్ధి చెందాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వేలాది మంది మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా పోతురాజుల నృత్యాలు, యువకుల కేరింతలతో ఉత్సాహభరితంగా,పండుగ వాతావరణంలో బోనాల ఉత్సవం ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో బాపు నగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,సుధాకర్ రెడ్డి, రవీందర్,మహేష్ చారీ,రాజు, ప్రభాకర్ రెడ్డి,కృష్ణ,ప్రవీణ్, సాయి,తుకారాం తదితరులు పాల్గొన్నారు.

ఏ దేశ ప్రగతి అయినా అభివృద్ధి అయినా యువత మీదే ఆధారపడి ఉంది.

- ఆచార్య దాసరి మురళీ మనోహర్

శేరిలింగంపల్లి,ఆగస్టు 12 (వార్తప్రభ):అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో గల కల్లం అంజిరెడ్డి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా ఆచార్య దాసరి మురళీ మనోహర్ (హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ) విచ్చేసి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ..ఐక్యరాజ్యసమితి వారు ఈ యువ శక్తి ఎదుర్కుంటున్న అతి ముఖ్యమైన సమస్యలైన విద్య, ఉపాధి,చట్టపరమైన రక్షణ,సంస్కృతి పట్ల అవగాహన,పౌరసత్వం లాంటి హక్కులపై అవగాహన కల్పించి, వారికి దశ,దిశ నిర్దేశించడానికి 2000వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 12 నాడు ఒక ప్రత్యేకమైన నినాదంతో ఐక్యరాజ్యసమితి ఈ అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరం' క్లిక్ నుండి పురోగతి వరకు'అనే నినాదంతో నిర్వహిస్తున్నారని అన్నారు." ఏ దేశ ప్రగతి అయినా,అభివృద్ధి అయినా ఎక్కువగా యువతమీదే ఆధారపడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ఇన్-ఛార్జ్ శ్రీనివాస్, విద్యార్థిని,విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ధర్మసాగర్,జిల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యానికి గురైన బాధితులకు సీఎం సహాయనిధి అభయం

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్.

కూకట్ వల్లి, ఆగస్టు 12 (వార్తాప్రభ):కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని 121కూకట్ పల్లి డివిజన్, ప్రకాష్ నగర్ కు చెందిన మున్ని కృష్ణ నాయుడు బ్రెయిన్ స్ట్రోక్ వలన నగరంలోని సిటీ న్యూరో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అనంతరం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయానిధికి దరఖాస్తు చేయికోగా రూ. 60 వేలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు అట్టి చెక్కును కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతులమీదుగా మున్ని కృష్ణ నాయుడు భార్య లలిత, కుమార్తె జయలకు అందచేజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి రమేష్ కు గొట్టిముక్కల వెంకటేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎడిటోరియల్

వైసీపీ నేతల మౌనం వెనక ఇంత భయం ఉందా..?

ఎన్నికల్లో ఓటమి దెబ్బకు వైసీపీ నేతలు మౌనంగా ఉంటున్నారా? లేక భయంతో తెరమరుగు అవుతున్నారా? అన్నది ప్రశ్న. ప్రస్తుతం జరుగుతున్న చర్చ చూస్తే.. జగన్ అంటే ఇష్టం లేకనే సీనియర్లు మౌనంగా ఉంటున్నారని.. అందుకే పార్టీకి, రాజకీయాలకు కూడా దూరమవుతున్నారని కొందరు సరికొత్త వాదనను తెరమీదికి తెస్తున్నారు. వాస్తవం ఏంటంటే.. ఏ పార్టీలో అయినా.. నాయకులు కొందరు మాత్రమే నిబద్ధతతో ఉంటారు. ఇంకొందరు అవకాశం కోసం ఉంటారు.అది టీడీపీ అయినా.. జనసేన అయినా.. బీజేపీ అయినా.. ఒక్కటే. దీనికి ఎవరూ అతీతులు కారు. అయితే.. వైసీపీకి కొంత మేరకు ఈ విషయంలో వెసులుబాటు ఎక్కువగా కనిపిస్తోంది. నిజానికి జగన్‌పై ఉన్న అభిమానంతో పార్టీలో ఉన్నవారు 30 శాతం మంది మాత్రమే. ఇది అక్షరాలా నిజం. ఎందుకంటే.. ఇతర పార్టీలు వారిని తీసుకోవు. లేదా.. వైఎస్‌కుటుంబంతో ఉన్న అవినాభావ సంబంధం కావొచ్చు. మొత్తానికి వారు జగన్‌తో మమేకం అయ్యారు.మిగిలిన 70 శాతం మంది కూడా వ్యాపారాలు, అవసరాలు, అవకాశాల కోసమే జగన్ వెంట ఉన్నారు.ఈ విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే.. ఇలాంటి వారు కూడా ఇప్పుడు పార్టీ మారకుండా.. మౌనంగా ఉంటున్నారు. దీనికి కారణం .. పొరుగు పార్టీల్లో అవకాశం లేకపోవడం, అవకాశాలు రాకపోవడమే. అయితే.. మౌనంగా ఉండడానికి ప్రధాన కారణం.. తమపై ఉన్న కేసులు కావొచ్చు.. రాజకీయంగా ప్రత్యర్థులు తిరగబడతారన్న వ్యూహం కావొచ్చు.అందుకే మెజారిటీ నాయకులు మౌనంగా ఉంటున్నారు. దీనిని జగన్‌కు ముడిపెట్టి చూడలేం. ఇతర పార్టీ లకు.. జగన్ పార్టీకి మధ్య తేడా ఉంది. జగన్ స్వయంగా ఏర్పాటు చేసుకున్న పార్టీ కావడం.. తన నేతృ త్వంలోనే కార్యక్రమాలు ముందుకు సాగాలన్న లక్షణం ఆయన సొంతం చేసుకోవడం కారణంగానే ఇప్పు డు పార్టీలో ఆయన కంట్రోల్ ఎక్కువగా కనిపిస్తోంది.వాస్తవానికి జగన్ అంటే.. ఇష్టం లేని వారో.. కాదనేవారో.. ఆ పార్టీలో లేరు. అంతా ఇష్టపడే ఉంటున్నారు. అయితే.. అవకాశం కోసం ఎదురు చూసేవారు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కూటమి సర్కారు కంట్లో పడడం కంటే.. వారి విషయంలో మౌనంగా ఉంటే.. ఇప్పుడు కాకపోతే.. మరో రెండేళ్ల కైనా తమకు అవకాశం చిక్కుతుందన్న ఆశే వారిని నడిపిస్తోందన్నది వాస్తవం. అందుకే ఈ మౌనం!!

ప్రకాశం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి ఆగస్టు 12 వార్తా ప్రభ ప్రతినిధి ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ను సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను బహుకరించారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చేపట్టాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ను డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కోరారు.

పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్ట్



కనిగిరి ఆగస్టు 12 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లోని నుచ్చు పొద గ్రామ నరిహద్దుల్లో సోమవారం పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పామూరు ఎస్సై ఎం సైదుబాబు పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుండి 12, 780 రూపాయలు ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. డి రమణయ్య, సిఎస్ పురం స్టాప్ ఎస్సై సైదుబాబు వెంట ఉన్నారు.

In the Court of
The VIIAddl. Senior Civil Judge,
Vijayawada
A.S. No. 10/2023
Between:-
(1). G. Pavani, W/o. Rama Krishna
(2). G. Dimple Akshaya,
D/o. Rama Krishna
(3). G. Jaya Abhay, S/o. Rama Krishna
... Petitioners
And
(1). G.B.N.T. Sundara Rao,
S/o. Late Venkateswara Rao,
Hindu, A/a : 61 Years,
D.No. 3-113/2, S.V. Colony,
Sarur Nagar, Hyderabad.
(2). G. Subramanyam,
S/o. Late Venkateswara Rao,
Hindu, A/a : 51 Years,
D.No. 33-14-11/A, Sai Nilayam,
Sitarampuram, Vijayawada.
(3). T. Sambasiva Rao, Hindu,
A/a : 55 Years, D.No. 29-6-41,
Nakkala Road, Governorpet,
Vijayawada.
(4). Kaza Radha Bai,
W/o. K.V. Krishna Rao, Hindu,
A/a : 70 Years, Durga Agraharam,
Vijayawada.
... Respondents
The Respondents 2 and 4 in the above Case take notice that the above Case is posted to 19-08-2024 and You are hereby informed to appear before the Hon'ble Court on 19-08-2024 at 10-30 A.M. either in Person or through an Advocate. If You fail to attend the Hon'ble Court on that Day, the Case will be disposed exparte against You.
(By Order of the Hon'ble Court)
Ch. Damodara Rao
Advocate for Appellaints
Vijayawada. Cell No. 9393999545.
12-8-2024

IN THE COURT OF
THE V ADDL. CIVIL JUDGE
(JUNIOR DIVISION):
VIJAYAWADA
O.S. No. 524/2022
Between:-
K.L. Narayana ... Plaintiff
And
1. Bitchapogu Anthoney,
Son of Mariyajoji,
2. Bitchapogu Rojamma,
Wife of Mariyajoji,
1 And 2 Reside in D.No. 17-10-9,
Baptistpalem, Vijayawada-3.
... Defendants
Defendants take Suit Summons in the above Suit filed against You, by the Plaintiff for realization of the Suit Amount of Rs. 4,30,000/- under the Suit Promissory Note and the said Suit stands posted to 22-08-2024 for Your appearance. Appear before the Hon'ble Court on that Day at 10-30 A.M., Personally or through an Advocate. Else next step follows.
(By Order)
T.V.N. Vasudeva Rao
Advocate for Plaintiff
Gudivadavari Street,
Vijayawada.
12-8-2024

రాష్ట్రంలోని సహజ వనరుల్ని కాపాడుకుంటాం

- గత ఐదేళ్ల పాలనలో సహజ వనరుల్ని దోచుకున్నారు
- శాస్త్ర సాంకేతికంగా మైనింగ్ శాఖను పటిష్ట పరిచేలా చర్యలు తీసుకుంటాం
- నేషనల్ మినలరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్ట్ 6వ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీవట్నం ఆగస్టు 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్రంలో అంతులేని సహజ వనరులున్నాయని, వాటిని రాష్ట్ర అబ్యున్నతికి వినియొగిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఢిల్లీలో కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి, అనుశాఖ సహాయమంత్రి డా.జితేంద్ర సింగ్, కేంద్ర మైనింగ్ శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దుబే ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మినలరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్ట్ 6వ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జ్ఞాపిక అందించి, శాలువాతో మంత్రి కొల్లు రవీంద్ర సత్కరించారు.ఆంధ్రప్రదేశ్ లో అపారమైన సహజ వనరులు, విభిన్నమైన ఖనిజ వనరులు ఉన్నాయని, వాటిని సరైన మార్గంలో వినియోగించుకుంటే రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి మార్గదర్శిగా నిలుస్తుందని అన్నారు. వనడియం, టైటానియం, నికెల్, ఫోస్పోరైట్, ఫాస్ఫేట్, గ్రాఫైట్, లిథియం, ప్లాటినం లాంటి విలువైన వనరులు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న వనరులని సాంకేతికంగా వినియోగించుకోవడమే లక్ష్యంగా 1996 లో నేషనల్ మినరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేసింది. మినరల్స్ తవ్వకాలకు 2% సీనరేజ్ ఫీజుగా నిర్ణయించారు. ఆ సొమ్మునే రాష్ట్ర ఖనిజన్వేషణకు వినియోగిస్తున్నారు. ఈ వ్యవస్థ సేవలను సమగ్రంగా వినియోగించుకోవడం, మెరుగు పరచడమే లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నాం. అదే సమయంలో రాష్ట్రంలోని మైనింగ్ కార్యకలాపాలపై సమగ్ర నిఘా కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయడలిచామని, అందుకు కేంద్ర ప్రభుత్ర గనుల శాఖ కార్యదర్శి కాంతారావుని సహకారం అందించాలని అడిగారు. ఆంధ్రప్రదేశ్ కు దాదాపు 972 కి.మీ.ల తీర ప్రాంతం ఉన్నందున సముద్ర ప్రాంతంలో వనరుల అన్వేషణకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. తద్వారా.. పాలీమెటాలిక్ నోడ్యూల్స్, పాలీమెటాలిక్ సల్ఫైడ్‌లు మరియు ఇతర వనరులు కూడా అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్ యాక్ట్ 2002కి ఇటీవలి సవరణలు, ఆఫ్‌షోర్ ఖనిజాలున్న ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం వేలం వేయడానికి వీలు కల్పించడంపై చర్చించారు. తీరప్రాంత రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేందుకు రాబోయే ఆఫ్‌షోర్ మైనింగ్ నిబంధనలను పరిశీలించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని విన్నవించారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వేలంలో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని, అందుకోసం ప్రత్యేకంగా సీ బెడ్ మైనింగ్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. కార్యక్రమంలో అస్సాం మైన్స్ అండ్ మినరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి జోగన్ మోహన్, ఛత్తీస్ ఘర్ ఆరోగ్య శాఖ మంత్రి శ్యాం బిహారి జైస్వాల్, గుజరాత్ పరిశ్రమల శాఖ మంత్రి బల్వంత్ సింగ్ రాజ్ పుత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్యదర్శులకు, సర్పంచులకు శిక్షణ తరగతులు

సంగం, ఆగస్టు 12 (వార్తప్రభ): శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాసంగం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎల్పిఓ దాసర నారాయణ పాల్గొని పంచాయతీ అభివృద్ధిపై వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. గ్రామపంచాయతీ విధులు, బాధ్యతలు గురించి వారికి అవగాహన కల్పించారు. పారిశుద్ధ్య నిర్వహణ, వీధిలైట్లు, చెత్త సేకరణ తదితర వాటిపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపి, ఈఓపిఆర్డి అప్పాజీ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నైపుణ్యాలకు పదును పెడితే మంచి ఉపాధి

విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 (వార్తా ప్రభ ప్రతినిధి)విద్యార్థులు తమలోని నైపుణ్యాలకు పదును పెడితే మంచి ఉపాధి అవకాశాలను పొందుతారని హిందూజ గ్లోబల్ సొల్యూషన్స్ ఆపరేషన్స్ ఇండియా జనరల్ మేనేజర్ గీతా రాజపుత్ అన్నారు. కేబీఎన్ కళాశాల కంప్యూటర్స్ విభాగం, ప్లేస్‌మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ నాస్కామ్ సౌజన్యంతో కెరీర్ గైడెన్స్‌పై సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన గీతారాజపుత్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రధానంగా కంప్యూటర్స్, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి రంగాల్లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే వాటికి సంబంధించి నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఆయా నైపుణ్యాలకు సంబంధించి నాస్కామ్ పలు కోర్సులను అందిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా కోర్సులను పూర్తి చేసి నాస్కామ్‌లో నమోదు చేసుకున్న వారికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. నాస్కామ్ ఏపీ, టీఎస్ రాష్ట్రాల రీజనల్ లీడ్ (అకాడమిక్) బీ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమలోని ప్రత్యేకతలను గుర్తించాలన్నారు. వాటికి పదును పెట్టాలన్నారు. అంతేకాకుండా నైపుణ్యాలను పెంపొందించే దిశగా కొన్ని కోర్సులను అభ్యసిస్తే మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి, విభాగాధిపతి పీ రవీంద్ర, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం

- గ్రామాలలో శానిటేషన్,క్లోరినేషన్ గురించి జూన్ 22న ఎంపిడివొ కి వినతిపత్రం అందజేశాము - వ్యాధులు అరికట్టాలంటే మండలంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాల్సి ఉంది-డాక్టర్.పి.మనిబాబు - "వార్తా ప్రభ" కథనానికి స్పందన

రెడ్డిగూడెం ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి):సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ముందుగానే ఎలాంటి జాగ్రత్తలు పాటించాలలో ఇంటింటికి తిరిగి ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.పి. మనిబాబు పేర్కొన్నారు.ఈ నెల 10న "వార్తా ప్రభ" దినపత్రికలో ప్రచురించి న ""మైలవరం ను వణికిస్తున్న జ్వరాలు'- 'రెడ్డిగూడెం మండలంలో విజృంభిస్తున్న టైఫాయిడ్"" 'అనే కథనానికి స్పందిస్తూ రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.మనిబాబు సోమవారం ప్రకటనలో తమ వివరణ ఇచ్చారు.వర్షాకాలం కావడంతో ప్రజలు సీజన్ వ్యాధుల బారినపడే అవకాశం ఉందని,మండలంలోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో శానిటేషన్ పనులు ప్రారంభించిన క్లోరినేషన్ చేయించాల్సిందిగా 2024 జూన్ 22న స్థానిక ఎంపిడివొ కి వినతిపత్రం అందజే శామని తెలిపారు.ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతి గ్రామంలో రెండు బృందా లు నిరంతరం ఫీవర్ సర్వే, దోమ లార్వా గుర్తించి పూర్తిగా నిర్మూలించడం జరిగిం దన్నారు.పి డి పి లో భాగంగా ప్రతి గ్రామాన్ని సందర్శించి ఫ్రిజ్ లు, కూలర్లు, తొట్టెలు, టైర్లు, నీళ్లు నిల్వ ఉండే రాళ్లు, పనికిరాని డబ్బాలు, కుండలు, ఇతర పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించి లార్వా ను నాశనం చేస్తున్నామని తెలిపారు.వేడి వేడి ఆహార పదార్థాలు మాత్రమే తినాల ని,వంటపాత్రలపై ఎప్పటికప్పుడు మూతలు ఉంచాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని,కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని డాక్టర్ తెలియజేశారు. వైద్య శిబిరాలు పెట్టి రోగులకు మందులు అందజేస్తు న్నామని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జారీ చేసిన సర్క్యులర్ ను రెడ్డిగూడెం మండలంలో ని పియంపి మరియు ఆర్ యం పి లకు అందజేసిన ట్లు తెలిపారు.అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకుం టున్నామని డాక్టర్ మనిబాబు వెల్లడించారు.

దివంగత కళ్లే లలిత పేరిట మహా అన్నసమారాధన

విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్లే లలిత వీధిలో పేదలకు మహా అన్నసమారాధన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్లే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్లే సీతా మహాలక్ష్మి పాల్గొని స్వర్గీయ కళ్లే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్లే కుటుంబ సభ్యులు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ కళ్లే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 33నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్లే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.పాదచారుల దాహర్తిని తీర్చడానికి వాటర్ కూలింగ్ ఫ్రిజ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రానున్న రోజులలో కళ్లే లలిత ట్రస్ట్ సేవలు విస్తరిస్తామని ట్రస్ట్ అధ్యక్షులు కళ్లే కుటుంబ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

దళిత మోర్చా అధ్యక్షులు దేవానంద్ ను కలిసిన చేజర్ల దళితులు

చేజర్ల ఆగష్టు 12 (వార్తాప్రభ) భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం దళిత మోర్చ కోస్టల్ ఆంధ్ర జోన్ సమావేశానికి బిజెపి రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్ మరియు ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాసులు విచ్చేయడం జరిగినది.వారు మాట్లాడుతూ బిజెపి దళితుల పక్షాన నిలబడి దళితులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చేజర్ల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కామంచి భద్రయ్య దళిత మోర్చా మండల అధ్యక్షుడు యల్లంటి శ్రీనివాసులు దళిత మోర్చా సీనియర్ నాయకులు పొట్టేల కోటేశ్వర రావు కొమ్మల ప్రసాద్ పాల్గొని శాలువాలు కప్పి వారిని ఘనంగా సన్మానించారు.

కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి ఆగస్టు 12 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు ఏమైనా అసౌకర్యాలు జరుగుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని డాక్టర్ ఉగ్ర ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులను డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశించారు.

రాజకీయాల్లో నైతిక విలువలకు కట్టుబడి ఉండాలి: ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

గన్నవరం : ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) రాజకీయ నాయకులు నైతిక విలువలకు కట్టుబడి ఉండాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు సూచించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా సోమవారం సాయంత్రం ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టులో వెంకయ్య నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డను సాదరంగా ఆహ్వానించిన వెంకయ్య నాయుడు దాదాపు గంటన్నర సేపు వారిద్దరూ వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా రాజకీయాల్లో ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదోతెలియచేస్తూ వెంకయ్యనాయుడు ఎమ్మెల్యే యార్లగడ్డకు పలు సూచనలు ఇచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలతో పాటు మానవతా విలువలకు కట్టుబడి ఉండాలని, కులమతాలకతీతంగా ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రతి ఒక్కరికి పనులు చేసి పెట్టి మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. గత కొంతకాలంగా రాజకీయాల్లో బూతులు మాట్లాడటం ఫ్యాషన్ గా మారిందని దీన్ని ప్రజలు కూడా చిత్కరించుకున్న విషయం మొన్నటి ఎన్నికల్లో స్పష్టమైందన్నారు. అందరితో మమేకమవుతూ ముందుకు సాగితే భవిష్యత్తు ఉంటుందని వివరించారు. కమిట్మెంట్ తో పనిచేస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని వెంకయ్య నాయుడు తెలిపారు. మాతృభాష అభివృద్ధికి కృషి చేయాలని యార్లగడ్డ కు సూచించారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించటంతో పాటు, తగు సూచనలు సలహాలు ఇవ్వాలని వెంకయ్య నాయుడును యార్లగడ్డ కోరారు. యార్లగడ్డ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఆయన నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

పూజిత అపార్ట్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గా ముళ్ళపూడి వెంకట సత్య భగవాన్

విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) పూజిత అపార్ట్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గా ముళ్ళపూడి వెంకట సత్య భగవాన్ గెలుపొందారు. సోమవారం తాడేపల్లి లో పూజిత వాటరఫ్రంట్ అపార్ట్మెంట్ 220 ఫ్లాట్స్ కి మేనేజ్మెంట్ కమిటీకి ప్రెసిడెంట్ అభ్యర్థులకు ఎన్నికల నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలలో అపార్ట్మెంట్ ఓనర్స్ మరియు వారి ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొవటం జరిగింది. మొత్తం 220 ఫ్లాట్స్ గాను 144మంది ఓటేసారు. అందులో ప్రెసిడెంట్ గా ముళ్ళపూడి వెంకట సత్య భగవాన్ 124 ఓట్లతో గెలిచి ఘనవిజయం సాధించారు. మిగిలిని అన్ని పోస్టులు నామినేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలి- సిపిఎం పార్టీ.

జగ్గయ్యపేట ఆగస్టు 12 (వార్త)ప్రభ:సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్, మలేరియా, డెంగు వంటి జ్వరాలు ప్రబలకుండా గ్రామంలో దోమల నివారణకై మలాథిన్ స్ప్రే చేయాలని సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా కోరారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం సచివాలయ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, ప్రతి ఒక్కరి ఇంట్లో జ్వరాలతో బాధపడుతూ హాస్పిటల్ లో వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని ఇటీవల కాలంలో గ్రామంలో డయేరియాతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని కాబట్టి డయేరియా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో ట్యాంకులను క్లోరినైజేషన్ చేయటంతో పాటు డ్రైనేజీ కాలువలను తీయాలని బ్లీచింగ్ చెల్లించాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.

పేద విద్యార్థులుకు బ్యాగులు, గొడుగులు పంపిణీ

పెనుగంచిప్రోలు ఆగస్టు 12 (వార్త)ప్రభ:పెనుగంచిప్రోలు గ్రామంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల్లో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తుఫాన్ కాలనీ నందు ముత్తూట్ మినీ ఫైనాన్స్ పెనుగంచిప్రోలు బ్రాంచ్ వారు పేద విద్యార్థులుకు బ్యాగులు, గొడుగులును పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. సాయి హర్ష , సర్పంచ్(వేల్పుల పద్మ కుమారి, ఎం దుర్గ ప్రసాద్ ,ఎం ఈ ఓ రవీంద్ర,టీచర్ ప్రభావతి , మరియు ఏపీ స్టేట్ హెడ్ కె.కన్నబాబు , జోనల్ మేనేజర్ నిరంజన్ కుమార్,బ్రాంచ్ మేనేజర్ ఎస్. వీరస్వామి , రీజనల్ మేనేజర్ శంకర్, మరియు ఎస్ఎంసీ చైర్మన్ పాల్గొన్నారు.

రాజధాని అభివృద్ధి కాంక్షిస్తూ విరాళం

పెనుగంచిప్రోలు ఆగస్టు 12 (వార్త)ప్రభ:అమరావతి రాజధాని అభివృద్ధి కాంక్షిస్తూ మాజీ జడ్పీటీసీ, పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ కాకాని శ్రీనివాస రావు వారి కుమారుడు కాకాని భరత్ కుమార్ తన వంతు బాధ్యతగాఒక లక్షా నూట వదహారు రూపాయలు జగ్గయ్యపేట శాసన సభ సభ్యులు శ్రీరాం తాతయ్య కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ టీడీపీ నాయకులు కాకాని శ్రీనివాస రావు, లగడపాటి ప్రవీణ్, నలమోలు వెంకట శివరామ ప్రసాద్, కొల్లా రఘురామయ్య, కొల్లా వెంకటేశ్వర రావు, నలజాల సత్యనారాయణ, వసమా కృష్ణార్జున రావు, గింజుపల్లి రమణ, నల్లూరి అప్పా రావు,మిరియాల వేణు మొదలగు వారు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు.

కాకినాడ :ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)జెఎన్టియుకె ప్రాంగణంలో సోమవారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సిసి) ఆధ్వర్యంలో 'తల్లి పేరు మీద ఒక చెట్టు' అనే నినాదంతో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్ఛార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్.మురళీకృష్ణ విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ. కెవి. రమణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్రావు, ఎన్సిసి ఆఫీసర్ బల్వాన్ సింగ్లు విచ్చేశారు. యుసిఇకె ఎన్సిసి కేర్ టేకర్ డా.టి. లక్ష్మణ కిశోర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఇన్ఛార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ మాట్లాడుతూ తల్లి పేరు మీద మొక్కలను నాటడం అంటే తల్లిని పూజించడంతో సమానం అని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అధిక సంఖ్యలో మొక్కలు నాటేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మొక్కలను నాటడం ద్వారా విశ్వవిద్యాలయ ప్రాంగణం అంతా పచ్చదనంతో కళకళలాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ. కెవి. రమణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్. మోహన్రావు, ఎన్సిసి ఆఫీసర్ బల్వాన్ సింగ్, యుసిఇకె ఎన్సిసి కేర్ టేకర్ డా.టి. లక్ష్మణ కిశోర్, ఎస్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ కె. రమణాజీ, ఎన్సిసి అధికారులు, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

సేవా తత్పరులు బంటు రాములు ను ఆదర్శంగా తీసుకోవాలి -బి.సి.నేత భేరి

ఘనంగా బంటు రాములు మాస్టర్ కు సన్మానం

హైదరాబాద్, ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) జడ్పీ హైస్కూల్ కడుమూరి పాఠశాల లో బంటు రాములు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భేరి రామచంద్ర యాదవ్ పాల్గొని మాట్లాడుతూ బంటు రాములు సార్ వారి యొక్క అమ్మానాన్న పేరు మీద బంటు వెంకటయ్య, జయమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం పాఠశాల లో విద్యార్థులకు తన సొంత నిధులతో ఉపాధ్యాయులని ఏర్పాటు చేసి విద్య నందిస్తున్నటువంటి గొప్ప వ్యక్తి బంటు రాములు సార్ ఆన్నారు. వారిని మన గ్రామ పెద్దలు యువకులు, స్ఫూర్తిగా తీసుకొని పాఠశాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని భేరి రామచందర్ యాదవ్ అన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం మా అమ్మ నాయన పేరు మీద కూడా ఎన్నో సంవత్సరాలుగా భేరి వెంకటయ్య, వెంకటమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మిట్టకాంకల్ మరియు కడుమూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బాగా చదువుకోవాలని స్టడీ మెటీరియల్స్ పాఠ్య నోటు పుస్తకాలు స్పోర్ట్స్ కిట్స్ అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని ఏ విధంగా అయినా సహాయ సహకారాలు అందిస్తూ, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థుల బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. గ్రామానికి మంచి పేరు తేవాలనీ,. దేశానికి మంచి పేరు తేవాలనీ, ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు భేరి పిలుపునిచ్చారు. మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి,తను అమ్మ నాన్న శ్రీమతి భేరి వెంకటమ్మ %డ% శ్రీ భేరి వెంకటయ్య మెమోరియల్ ట్రస్టు ద్వారా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తు ఈ పరంపరను ఇకముందు కూడా కొనసాగిస్తామని చెప్పటం జరిగింది. తరువాత గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు అందరు కలిసి కట్టుగా పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంత కంకల్ గ్రామ వాస్తవ్యులు మురళి, అనిల్, చిన్నబండయ్య ఆయన కూడా ఒక టీచర్ ను తన సొంత నిధులతో ఇవ్వడం జరిగింది. ఈ స్కూల్ అభివృద్ధిలో భాగంగా మరుగుదొడ్లు కట్టిస్తున్న మల్లేశం కి కూడా భేరి అభినందనలు తెలియజేశారు. ఈ స్కూల్ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఏ.పి.సి.చైర్మన్ ఎం.. లక్ష్మీ, జడ్పీ స్కూల్ హెడ్మాస్టర్ మోసెస్, మండల పరిషత్ హెడ్మాస్టర్ మధు,మాజీ సర్పంచ్ అష్టల్, పోచయ్య తో పాటు గ్రామ పెద్దలు గౌస్, వెంకటస్వామి, మల్లేష్, ఏ.ఎస్.ఐ. అనంతయ్య, సాయన్న ముదిరాజ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం

ఎమ్మిగనూరు:ఆగస్టు 12 వార్త ప్రభ జిల్లా పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాఎస్పీ బిందు మాధవ్, అడిషనల్ ఎస్పీ సెబ్ కర్నూలు నాగరాజు, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్, సెబ్ సి ఐ భార్గవ్ రెడ్డి ఆధ్వర్యం లో జరిపిన దాడులలో ఎమ్మిగనూరు మండలంలోని ఎమ్మిగనూరు నుండి కర్నూల్ పోవు బస్సు రోడ్డుపై గువ్వల దొడ్డి క్రాస్ రోడ్డు వద్ద కర్ణాటక అక్రమ మద్యం కేసులో ఒక కారు నందు 3072(90 ఏం.ఎల్.) ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్స్ కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తుండగా విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో స్వాధీనం చేసుకున్న వాటి విలువ సుమారు మార్కెట్లో 3 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కేసులో జంగం మల్లికార్జున, బి.రంగస్వామి, పశువుల మల్లికార్జున, బోయ లక్ష్మన్న మొత్తం నలుగురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించడం జరిగింది. ఈ దాడుల్లో ఎమ్మిగనూరు ఎస్. ఐ.సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్స్,పి. గౌస్ రబ్బాని,వి లింగప్రసాద్ , ఏ. గోపాల్, కానిస్టేబుల్స్ భరత్, నరసింహ రెడ్డి, రాధమ్మ మరియు లక్ష్మన్నలు పాల్గొన్నారు. ప్రజలు అక్రమ మద్యం గురించి ఫిర్యాదు చేయదలచినచో 9440902579 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి కఠిన చర్యలు తీసుకొనబడును.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన 16 విన్నతులు

విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఈ సోమవారం ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన ఫిర్యాదులకు, శాఖాధిపతులు ఆ సమస్య ఉన్న ప్రదేశానికి స్వయంగా విచ్చేసి ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని ఇస్తున్నారని, ఒకవేళ ఆ సమస్య విభిన్న శాఖల సంబంధించిన అయినప్పటికీ శాఖాధిపతుల సమన్వయంతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన 16 ఫిర్యాదులలో అత్యధికంగా పట్టిన ప్రణాళిక కు సంబంధించినవి తొమ్మిది కాగా ఇంజనీరింగ్ సంబంధించినది 4, రెవెన్యూ, ఎస్టేట్, ప్రజారోగ్యం సంబంధించినవి ఒకటి ఉన్నాయి.ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్రతో పాటు అడిషనల్ కమిషనర్ (జనరల్) డాక్టర్ ఏ. మహేష్, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కే.వీ సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ)జి.సృజన, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్ రెడ్డి, బయాలజీ సూర్యకుమార్, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ మాల్యాద్రి, జాయింట్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ లత తదితరులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకును తనిఖీ చేసిన సీఈవో శ్రీనివాసరావు

అనుమనముద్రంపేట ఆగష్ట 12 (వార్తాప్రభ) మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకును జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు సోమవారంతనిఖీ చేశారు.ఈ సందర్భంగా బ్యాంకులోని లాకర్లను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. బ్యాంకు సేవలు గురించి ఖాతాదారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏఎస్ పేట సహకార బ్యాంకు పరిధిలో ఇప్పటివరకు వివిధ రకాల రుణాలు ఏడు కోట్లు మేర అంద చేయడం జరిగిందని తెలిపారు అలాగే సుమారు మూడు కోట్ల వరకు డిపాజిట్లు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తమ బ్యాంకు ద్వారా వ్యవసాయదారులకు పంట రుణాలు దీర్ఘకాలిక రుణాలు బంగారు ఆభరణాలపై రుణాలు హౌసింగ్ మార్ట్ గేజ్ రుణాలు పొదుపు రుణాలు విద్య రుణాలు తదితర రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు.అలాగే డిపాజిట్ 11 ద్వారా అత్యధిక వడ్డీ లభిస్తుందని సూచించారు.అలాగే చేతివృత్తుల పనికి సంబంధించి విశ్వధర్మ యోజన పథకం ద్వారా రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు చిన్నపిల్లలకుకలల సాకారం పథకం కేంద్ర ప్రభుత్వం నుండి సబ్సిడీతో సోలార్ ప్రాజెక్టుకు రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.మొబైల్ బ్యాంకింగ్ ఫెసిలిటీ ఉందని తెలిపారు త్వరలో యూపీఐ పేమెంట్ లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఈ సందర్భంగా తొలిసారిగా తమ బ్యాంకు నుండి కారు లోను అందజేయడం జరిగిందని తెలిపారు.బ్యాంకు నుండి విరివిగా రుణాలు అందజేస్తామని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సుబ్బారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఆరవ రోజు బీపీ మండల్ దివస్

వికారాబాద్ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గం, పూడూరు మండలము, కడుమూరు గ్రామం బీహార్ మాజీ ముఖ్యమంత్రి మండల కమిషన్ చైర్మన్ బిందెశ్వర్ ప్రసాద్ యాదవ్ వారోత్సవాల సందర్భంగా ఆరవ రోజు ముఖ్యఅతిథిగా భేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. మండల కమిషన్ చైర్మన్ బిందెశ్వర్ ప్రసాద్ యాదవ్ వారోత్సవాల సందర్భంగా ఆరవ రోజు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర జేబీసీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాబోవు లోకల్ బాడీ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ వాగ్దానం చేసిన విధంగా 42% బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని, అదేవిధంగా బీసీల కులాల గణన చేపట్టి చట్టసభల్లోను అన్నింట రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని" భేరి" కోరడం జరిగింది. మండల్ కమిషన్ చైర్మన్ బీపీ మండల్ చేసిన సిఫారసులు 40 ని కూడా వెంటనే అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 42 శాతం రిజర్వేషన్ వచ్చేవరకు లోకల్ బాడీ ఎలక్షన్స్ జరగనివ్వమని ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. అందరూ వార్డ్ మెంబర్ లుగా సర్పంచ్ లు, ఎంపీటీసీగా, జెడ్పిటిసి, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్, మున్సిపల్ కార్పొరేషన్ లు, కార్పొరేటర్లు, అన్నింట పోటీ చేయాలని బిసి ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ముఖ్యంగా అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాటాలు చేయాలని, తప్పని పరిస్థితుల్లో వీధి పోరాటాలకు కూడా దిగాలని జిల్లా మండలాలలో విజ్ఞప్తులను ఎమ్మార్వో కలెక్టర్లు కూడా ఇవ్వాలని కోరడం జరిగింది. బీసీల ఐకమత్యమే మహాబలం, మన ధైర్యమే మనకు అండ, మన ఓటు మనం వేసుకుంటే అధికారమే మనకు హస్త గతమవుతుందన్నారు. అగ్రవర్ణాలు మనకు ఎప్పుడూ న్యాయం చేయవనీ, అడుక్కుంటే అధికారం రానేరాదనీ, మనం పోరాడాలి, గెలుపు కోసం పోరాడాలి, గెలుచుకొని అధికారం అష్టగతం చేసుకోవాలనీ భేరి పిలుపునిచ్చారు. అప్పుడే మన బీసీల అందరికీ న్యాయం జరుగుతుందనీ, ఎస్సీలు, ఎస్టీలకంటే ఘోరమైన నిరుపేదలు ఉన్న మన బీసీలు అభివృద్ధి చెందాలంటే మనం ఎంతో చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోరాటమే ఏకైక మార్గము ఉద్యమం చేస్తే మనం సాధించుకోగలుగుతామని భేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, మాజీ డిఎస్పి బంటు రాములు , అనంతయ్య, శేఖర్ సిహెచ్, మరియు దీక్షిత్ యాదవ్, కృష్ణ అభిమానులు, పెద్దలు, బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలోపాముకాటుకు నాజా 200 హోమియోపతి మందు పంపిణీ

హనుమాన్ జంక్షన్, ఆగస్టు 12(వార్తాప్రభ):రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కానుమోలుగ్రామంలో పాముకాటుకు నాజా 200 హోమియోపతి మందు 100 మందికి రైతు కూలీలకి అందజేశారు. కానుమోలు కోపరేటివ్ బ్యాంక్ సీఈఓ వడ్డీ సుమన్ కు హోమియోపతిమందు అందజేసి బ్యాంకు పరిధిలో ఉన్న మూడు గ్రామాలు ఉన్న ప్రజలు రైతులు కూడా అత్యవసర పరిస్థితుల్లో ఈ పాము కాటుకు హోమియోపతి ముందు ఉపయోగించవలసిందిగా కోరారు. రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరానికి రెండు లక్షల మంది పాము కాటికి గురవుతున్నారు వారిలో 50,000 మంది మరణిస్తున్నారు అని నాజా 200 హోమియోపతి మందు ప్రతి ఇంట్లో ఉండాలని తెలియజేశారు. పాము కాటికి గురైన వారు ఈ నాజా 200 హోమియోపతి మందు 10 నిమిషాలకు ఒకసారి ఐదు మాత్రలూవేసుకోవాలి

శత్రువు ప్రతిరూపము కోపము

కోపమే కాలనాగు
కాటేయును ఆరోగ్యము
కోపింప ఆగు! ఆగు!!
కలుగును నీకు విజయము
అది శత్రువు ప్రతిరూపము
ఆదిలోన అణచుకొనుము
అనర్థాలు అపారము
తెలుసుకొనుము ఈ నిజము
కోపానికి వేళాపాళ
లేదు లేదు చూడంగా
దానికతీతుడు భువిని
లేదు లేదు వెదకంగా
కోపానికి దూరమున్న
కోకొల్లలు లాభాలు
శాంతగుణము అలవడితే
బాగుపడును జీవితాలు

-గద్వాల సోమన్న
9966414580

మిల్క్' బిస్కెట్ ను విడుదల చేసిన ఐటిసి సన్ఫీస్ట్

నెల్లూరు:ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) పోషకాహారాన్ని అందించడంలో తమ సహకారాన్ని నొక్కి చెబుతూ,పాలు, గుడ్లను పిల్లలకు మరింత ఆకర్షణీయంగా చేయడంలో ఐటిసి సన్ ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్ ను విడుదల చేసింది. దీనిలోని సవాళ్ల పై ఐటిసి సన్ ఫిస్ట్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో కూడిన పెద్ద చర్చా కార్యక్రమం నిర్వహించారు.నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్)చైర్మన్మదన్ మోహన్ మైతీ,ఐడిఏ ఈస్ట్ జోన్ వైస్ చైర్మన్ డాక్టర్ దులాల్ చంద్ర సేన్,క్లినికల్ న్యూట్రిషనిస్ట్ లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ డాక్టర్ అనన్య భౌమిక్,సెలబ్రిటీ మామ్ కొనినికా బెనర్జీ,నరిషింగ్ స్కూల్స్ సహ వ్యవస్థాపకులుసీఈఓఅర్చన సిన్హా పాల్గొన్నారుపిల్లల అభివృద్ధి చెందుతున్న సంవత్సరాల్లో గుడ్డు పాలు రెండూ చాలా కీలకమని ప్యానెల్ లోని సభ్యులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. విటమిన్లు ఎ,డి,ఇ,ఐరన్ మొదలైన అనేక ఇతర పోషకాలతో కూడిన ప్రోటీన్కు మూలం అని వెల్లడించారు. పాలు,గుడ్డు వినియోగం పిల్లలకు మరింత ఉత్తేజాన్ని అందించేలావినూత్న మార్గాలను ప్యానెల్ చర్చించింది. ఈపరిజ్ఞానంఆధారంగా మరియు గుడ్డు పాల బిస్కెట్ పరంగాహోపరిక్రమ అంతరాన్నిఅర్థం చేసుకుంటూ, ఐటిసిసన్ఫీస్ట్ ఈరోజు తమ తాజా ఉత్పత్తి ఆవిష్కరణ అయిన సన్ఫీస్ట్ సూపర్ ఎగ్అండ్మిల్క్ బిస్కెట్స్గుడ్డెస్ ఆఫ్ ప్రోటీన్'తో పరిచయం చేసింది.పిల్లలు పోషకాహారాన్ని పొందేలాఐటిసియొక్క ఉత్పత్తి అభివృద్ధి బృందం ఈ బిస్కెట్ను జాగ్రత్తగా రూపొందించింది. ఇంకా, "సూపర్ కాంబో",సూపర్ టేస్టీ" అనే ట్యాగ్లైన్తము వినియోగదారులకుగుడ్ ఫర్ యుఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఐటిసిఫుడ్స్ యొక్కబిస్కెట్స్ కేక్స్ క్లస్టర్,సీఓఓ, అలీ హారిస్ షేర్ ఈ సందర్భంగా చెప్పారు. సన్ఫీస్ట్ ఎగ్అండ్మిల్క్ బిస్కెట్లు దక్షిణ తూర్పు భారతదేశం అంతటా రూ.5,రూ.10, రూ.30.ధరల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశ పాలన

పద్ధతి సరైంది కాదు - ప్రెసిడెంట ఖాజా బాబా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 12 (వార్తా ప్రభ (ప్రతినిధి) /లక్ష్మీదేవి వల్లి. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు రైల్వే కార్మికులు, ఉద్యోగులు స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. డివిజనల్ ప్రెసిడెంట ఖాజా బాబా మాట్లాడుతూ.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల అవలంబిస్తున్న నిరంకుశ ధోరణి సరైన పద్ధతి కాదన్నారు. కార్మికులకు రావలసిన డి ఎ లను వెంటనే ఇవ్వలన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని అమలుపరచాలన్నారు. కార్మికులకు చెల్లించవలసిన ఎనిమిదవ పే కమిషన్ విధానాలను రూపొందించి కార్మికులకు సరైన పద్ధతిలో చెల్లించాలన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం చొరవతో త్వరలోనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోల వెంకటేశ్వర్లు, బసవరి పుల్లయ్య, ఓం కుమార, సంపత్ ,ఉదయ్, రవితేజ, మనోజ్, వెంకట్, గోపాలరావు ,భార్గవి, మీనా,యూనియన్ నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శాశ్వత

ప్రాతిపదికను పదోన్నతులు కల్పించాలి

117, 128 జీవో ప్రతులను దహనం చేసిన ఫ్యాప్టో

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 12 (వార్తా ప్రభ ప్రతినిధి): – ఉపాధ్యాయులకు శాశ్వత ప్రాతిపదికన పదోన్నతులు కల్పించాలని, పని సర్దుబాటు ను నిలిపివేయాలని, 117, 128 జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎంఈవో కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీవో నెంబర్ 117, 128 ప్రతులను దహనం చేశారు. అనంతరం ఎంఈవో సిహెచ్.పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ సయ్యద్ ఖాసీం, మండల నాయకులు బి.రెడ్ స్టార్, వి.నరేంద్ర, బి.అమర్ నాయక్, కె.శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాసరావు, ఆర్మ్ స్ట్రాంగ్, కృష్ణారావు, మునీర్ పాషా, కుసుమ కుమారి, పి.వి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ ధార రైతు ఉత్పత్తుల పరస్పర సహకార సహాయక సంఘం ఆకస్మిక తనిఖీ

ఇబ్రహీంపట్నం ఆగస్టు 12(వార్తా ప్రభ ప్రతినిధి):– మండల పరిధిలోని కొటికలపూడి గ్రామం (వరల్డ్ విజన్ ఇండియా) ప్రేమ ధార రైతు ఉత్పత్తుల పరస్పర సహకార సహాయక సంఘమును, నాబార్డ్ కన్సల్టెంట్ , హైదరాబాద్ రీజనల్ ఆఫీసు బి. రాజకుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు సంఘం వారు నిర్వహిస్తున్న, రికార్డులు అన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు, నాబార్డ్ పోర్టల్ లో 79% ఏ గ్రేడులో ఉన్నందుకు రైతు సంఘం సభ్యులను, సీఈఓ ను, అభినందించారు.ఈ గౌడన్,ఈ ప్రాంత రైతులకు, ఎంతగానో ఉపయోగపడుతుందని, రైతులందరూ కలసి ,మంచిగా నిర్మాణం చేసుకున్నారని, అదేవిధంగా,రాబోయే రోజుల్లో,నాప్ కిసాన్, నేషనల్ అగ్రికల్చర్ ఇన్ఫ్రా ఫైనాన్స్ ఇండియా ద్వారా, ఆర్థిక సహాయం చేస్తాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్, రెంటపల్లి నాగరాజు,వరల్డ్ విజన్ ఇండియా ప్రేమధార మేనేజర్,ఎన్.జోష్ బాబు, సీఈఓ, బి. వెంకటేశ్వరరావు,కమిటీ సభ్యులు, ప్రెసిడెంట్ వి. జమలయ్య సెక్రెటరీ, సిహెచ్. కోటయ్య ట్రెజరర్ డి. నాగేశ్వరరావు,సూర్య ప్రకాష్, ప్రమీల, రైతులు, పాల్గొన్నారు.

సుజనా ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిల్ బహుకరణ

విజయవాడ వశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)42వ డివిజన్ ప్రియదర్శిని కాలనీకి చెందిన పావని అనే వికలాంగురాలికి సుజనా ఫౌండేషన్ ద్వారా సోమవారం ట్రై సైకిల్ అందజేసారు. పావని పుట్టకతోనే వైకల్యంతో ఉందని నడవలేని పరిస్థితుల్లో ఉండటంతో ఎన్డీయే కార్యాలయాన్ని సంప్రదించి సాయం చేయాలని కొరగా ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, సుజన ఫౌండేషన్ కోఆర్డినేటర్ వీరమాచినేని కిరణ్, పదివేల విలువ గల ట్రై సైకిల్ బహుకరించారు. సుజనా ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది వికలాంగులకు చేయూతని ఇచ్చామని ఆ సంస్థ కోఆర్డినేటర్ వీరమాచనేని కిరణ్ తెలిపారు. పావని కుటుంబ సభ్యులు సుజన ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య పాల్గొన్నారు.

తొర్రూర్ పట్టణ కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

తొర్రూర్ ఆగస్టు 12 (వార్తా ప్రభ) స్థానిక పట్టణ కేంద్రంలో78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు ఈనెల 12నుండి15 వరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా సోమవారం తొర్రూరు పట్టణంలో బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆధ్వర్యంలో 500మందితో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి వివేకానంద సెంటర్ వరకు జాతీయ జెండాలు చేతబూని భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ధేశ ప్రజల హృదయాలలో దేశభక్తిని మరోసారి తట్టిలేపుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ ద్వారా ప్రతీ పౌరుడు తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని పిలుపునిచ్చారు అని,దీనిలో భాగంగానే దేశవ్యాప్తంగా యువ మోర్చా కార్యకర్తలు లక్షలాదిగా తరలి వచ్చి పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం అనేక మంది ధేశ భక్తులు తమ ప్రాణాలను త్యాగ ప్రాయంగా అర్పించారని వారి త్యాగాలను స్మరించుకుంటూ, రాబోయే తరాలకు నాటి స్వాతంత్ర్య సమర యోధుల పోరాటం,వీర యోధుల చరిత్ర ను తెలియజేసి వారిలో ఈధేశం, సంస్కృతి పట్ల,ధర్మం పట్ల గౌరవం పెంపొందించే విధంగా ఈ తిరంగా ర్యాలీలు చేపట్టామని తెలిపారు.ప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తమ ధేశ భక్తిని చాటుకోవాలని తెలిపారు.ఈర్యాలీలో బీజేవైఎం కాలేజీ అవుట్ రీచ్ జిల్లా కన్వీనర్ నూకల నవీన్, మీడియా కో కన్వీనర్ చెన్నబోయిన రాజు,బీజేపీ,రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, మరియు వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్టు రాంబాబు,గట్ల భరత్, జలగం రవి,గంధం రాజు, నడిగడ్డ సందీప్, విష్ణు ,సిహచ్.విజయ్ కుమార్, కుమ్మరికుంట్ల శివ,తాటి జగదీష్,సిద్దు,భూక్యా నాగేష్,బబ్లూ, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

■ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య

కేసముద్రం ఆగస్టు 12 (వార్తా ప్రభ)సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. సోమవారం కేసముద్రం పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు.వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లొ డిఎస్పీ తిరుపతి రావు,రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్.ఐ మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత

వలిగొండ: ఆగస్టు 12 (వార్తాప్రభ):మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో పిడిఎస్ బియ్యాన్ని నిల్వ చేసినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు. షేక్ గౌస్ విజిలెన్స్ సిఐ అతని సిబ్బందితో కలిసి చిత్తాపురం నోముల మత్స్యగిరి వ్యవసాయ క్షేత్రం వద్ద ఒక రూములో అక్రమంగా కొనుగోలు చేసిన సుమారు 52 క్వింటాళ్ల బరువు కలిగిన 92 ప్లాస్టిక్ పిడిఎస్ బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. మత్స్యగిరిని విచారించగా ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి లేదని పేర్లను1) ధరావత్ మహేందర్, లక్ష్మణ్,వయస్సు 30 సంవత్సరాలు,కులం:లంబాడా, ఔ :వ్యాపారం,r/o భువనగిరి మండలం పచ్చర్లబోడు తండా గ్రామానికి చెందిన మహేందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పర్యావరణానికి అనుకూలం జీవ ఇంధనం

- హెచ్ పీసీఎల్ డీజీఎం రమేష్ బాబు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 12 (వార్తా ప్రభ ప్రతినిధి):– పర్యావరణానికి అనుకూలంగా స్థిరమైన అభివృద్ధికి ఉపయోగపడేవి జీవ ఇంధనాలు అని హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఆయిల్ కంపెనీ డీజీఎం కె.రమేష్ బాబు అన్నారు. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండపల్లి పారిశ్రామికవాడలోని హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కంపెనీలో రైతులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవ ఇంధనం చమురు వంటి శిలాజ ఇంధనాల నిర్మాణంలో చాలా నెమ్మదిగా సహజ ప్రక్రియల ద్వారా కాకుండా, బయోమాస్ నుంచి తక్కువ వ్యవధిలో ఉత్పత్తి చేయబడిన ఇంధనం అని చెప్పారు. కాలుష్యాన్ని తగ్గించడానికి, ఇంధన భద్రతను మెరుగుపర్చడానికి జీవ ఇంధనాలు దోహదపడతాయన్నారు. జీవ ఇంధనాన్ని మొక్కల నుంచి లేదా వ్యవసాయ, గృహ లేదా పారిశ్రామిక జీవ వ్యర్థాల నుంచి ఉత్పత్తి చేయవచ్చని తెలిపారు. ఇథనాల్ అనేది దేశీయంగా ఉత్పత్తి చేయబడిన ప్రత్యామ్నాయ ఇంధనం అని, ఇది సాధారణంగా మొక్కజొన్నతో తయారు చేయబడుతుందన్నారు. ఇది పంట అవశేషాలు, కలప వంటి సెల్యులోసిక్ ఫీడ్ స్టాక్ ల నుంచి కూడా తయారు చేయబడుతుందని చెప్పారు. మొక్కజొన్న ఉత్పత్తికి సమీపంలో ఉన్నందున ఇథనాల్ ప్లాంట్లు మిడ్ వెస్ట్ లో కేంద్రీకృతమై ఉన్నాయని తెలిపారు. సమావేశంలో ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రభుత్వం నిధులు కేటాయించడం పై హర్షం

కోడూరు, ఆగస్టు 12 (వార్తా ప్రభ) :ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నిధులు కేటాయించడంపై కోడూరు మండల ఎన్డీఏ నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం వద్ద పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గతంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు గ్రామపంచాయతీలకు 100 నుంచి 500 రూపాయలు మాత్రమే ఖర్చు చేసేందుకు పరిమితి ఉందని.కానీ నేడు ఎన్డీఏ ప్రభుత్వం జాతీయ జెండా ఆవిష్కరణ ఒక పండగ వాతావరణం లో నిర్వహించే విధంగా చిన్న పంచాయతీలకు రూ10,000, మేజర్ పంచాయతీలకు 25వేల రూపాయలు నిధులు కేటాయించడం పై సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నేతలు మర్రె గంగయ్య, పాలడుగు ఆనందరావు, కోట రాంబాబు, జరుగు పోతురాజు కొండవీటి సునీత, పూత బోయిన కరుణ్ కుమార్,పూతబోయిన సీతారత్న సాయిబాబు, కనగాల వెంకటేశ్వరరావు, జరుగు ఆదినారాయణ, పూత బోయిన లక్ష్మణరావు, కొల్లి వెంకటేశ్వరరావు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

ప్రాణం కాపాడిన పోలీసులు

జగ్గయ్యపేట ఆగస్టు 12 (వార్తప్రభ) పట్టణపోలీస్ స్టేషన్ కు ఆటో నగర్ ప్రాంతంలో ఎవరో చనిపోయి ఉన్నారని సమాచారం రాగా అక్కడికి వెళ్లి పరిశీలించగా వ్యక్తి బట్టలు లేకుండా పడి కొన ఊపిరితో పక్షవాతం కలిగి ఉండటం గమనించిన ఎస్సై సూర్య భగవాన్, ఎస్సై పద్మరావు,సిబ్బంది గోడ దూకి లోపలికి వెళ్లి సపర్యలు సేవలు అందించి, మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ ను పిలిపించి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడు ఆరోగ్య పరిస్థితి క్షేమంగానే ఉందని తెలిపారు.ఎస్సై సూర్య భగవాన్, ఎస్సై పద్మరావు వారి సిబ్బంది సేవలను ప్రశంసిస్తూ నిజంగానే వారు భగవంతుడు రూపంలో వచ్చారని అని గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

రైతులకు సాగునీరు విడుదల చేసిన

శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట ఆగస్టు 12 (వార్తప్రభ) వత్సవాయి మండలం పోలంపల్లి లిఫ్ట్ స్కీమ్ వద్ద పోలంపల్లి, పెంట్యాలవారిగూడెం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరు అందించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఆంధ్ర, తెలంగాణ రైతులకు సుమారు మూడువేల ఎకరాలకి సాగునీరు అందుతుంది. ఇది రైతాంగానికి ఆనందదాయకం అని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం చైర్మన్ పెంటేల వెంకటేశ్వరరావు, వత్సవాయి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు, సిపిఎం జిల్లా నాయకులు చిరుమామిళ్ళ హనుమంతురావు, అధికారులు ఇంకా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు రైతులు పాల్గొన్నారు. మరియు జగ్గయ్యపేట మండలం గౌరవరం వద్ద శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఎన్ ఎస్ పి కాలువ లాకుల వద్ద గంగమ్మకు జలహారతి పట్టి గంగమ్మకు పసుపు,కుంకుమతో పాటు చీర,సారెలను సమర్పించి గేట్లు ఎత్తడం జరిగింది.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూగత కొన్ని సంవత్సరాల నుండి ఖరీఫ్ సాగుకు నీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందులు నేడు తొలగిపోయాయి అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు

పట్టణంలో ముమ్మరంగా పోలీస్ తనిఖీలు

■ తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే జగదీష్

తొర్రూర్ ఆగస్ట్ 12 (వార్తా ప్రభ) స్థానిక పట్టణ కేంద్రంలో అన్నారం రోడ్డు చౌరస్తాలో పోలీస్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించడం జరిగింది. సోమవారం ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ మాట్లాడుతూ, వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన, వాహనాలకు రిజిస్ట్రేషన్స్ పేపర్లు వాహనదారులకు లైసెన్సులు లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు వేగంగా నడిపించిన, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలుకు పంపించడం జరుగుతుందని, ఆయన తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా అన్నారం చౌరస్తా బస్టాండ్ సెంటర్ పాలకేంద్రం సెంటర్లలో తనిఖీలు నిర్వహించి వాహనదారుల రిజిస్ట్రేషన్ పత్రాలను లైసెన్సులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎస్సై రాంజీ నాయక్ దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు పెద్ద వంగర ఎస్సై ఉపేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు ఎంపిడివా గా ఈశ్వరి దేవి

రిలీవ్ అయిన ఏ.శ్రీనివాసరావు

శ్రీనివాసరావు ను సన్మానించిన కార్యాలయ సిబ్బంది,

జి.కొండూరు ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి):జి.కొండూరు మండల అభివృద్ధి అధికారిగా ఈశ్వరి దేవి సోమవారం సాయంత్రం భాద్యతలు చేపట్టారు.2024 సార్వత్రిక ఎన్నికల బదిలీలలో భాగంగా జి.కొండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఏ.శ్రీనివాసరావు జిల్లా పరిషత్ ఉన్నతాధికారుల ఆదేశా లతో సోమవారం విధుల నుంచి రిలీవ్ అయ్యారు.ప్రస్తుతం మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరి దేవి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించా రు.విధుల నుంచి రిలీవ్ అయిన ఏ. శ్రీనివాసరావు ను కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

అసంబద్ధ ఉపాధ్యాయ సర్దుబాట్లను వెంటనే ఆపేయాలి..

- అసంబద్ధ నిర్ణయాలతో ముందుకెళ్తే ఉద్యమించక తప్పదు
- అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని నేరుగా విద్యాశాఖ మాత్యులతో ఏర్పాటు చేయాలి.
- 15,000 మంది పైన ఉపాధ్యాయులను సర్ ప్లస్ గా చూపించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము
- నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

విజయవాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అసంబద్ధంగా జరుగుతున్న ఉపాధ్యాయ సర్దుబాటు ను పూర్తిగా వ్యతిరేకిస్తోందని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాస్ రావులు ప్రకటనలో తెలిపారు . ప్రస్తుతం చేస్తున్న ఉపాధ్యాయ సర్దుబాట్ల కు శాస్త్రీయత లేదని తెలిపారు. అధికారులు కేవలం కొన్ని సంఘాల ను మాత్రమే పిలిచి వాళ్ళ యొక్క అభిప్రాయాలు తెలుసుకోవటం జరిగింది. అధికారుల అలసత్వమా లేక సంఘాల యొక్క ప్రాతినిధ్య లోపమో తెలియదు, కానీ ఈరోజు ఆంధ్రప్రదేశ్లో వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో ఉపాధ్యాయ విద్యా వ్యవస్థను గందరగోళానికి దారితీసిందన్నారు. ఇది పూర్తి అసంబద్ధం అని దాదాపు 15 వేలమంది ఉపాధ్యాయులను మిగులు గా తేల్చడం అంటే విద్యా వ్యవస్థలో ఉన్న డొల్లతనాన్ని బయటకు తీస్తుందని, ఇప్పటికే దాదాపు 25 వేల పోస్టులకు పైన గత ప్రభుత్వం రద్దు చేసిందనీ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల తర్వాత తదుపరి కూడా 15 వేల పోస్టులు మిగులుగా ఉన్నాయని నిర్ధారించడం ద్వారా గత ప్రభుత్వం ఆచరించిన విధానాన్ని ఈ ప్రభుత్వం కూడా ఆచరిస్తుందనే అపోహకు అవకాశం కల్పిస్తున్నారని ఉపాధ్యాయులు, విద్యా వేత్తలు భావిస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గమనించాలని కోరారు. ఈ ప్రభుత్వం కూడా ఇలాగే నియంత్రత్వ పోకుండా కొనసాగిస్తే ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్ర నష్టాన్ని గురి అయ్యే అవకాశం ఉందన్నారు. తదుపరి ఉపాధ్యాయ వర్గం అంతా పోరాటానికి సిద్ధం అవ్వాల్సిన అవసరం ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .వెంటనే పని సర్దుబాటు ప్రక్రియను ఆపేయాలని కోరారు, అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని విద్యాశాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ల ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు. ఆ సమావేశం అనంతరం ఒక మెరుగైన నిర్ణయాన్ని తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కార్యకర్తల బలం నాయకులకు అవసరం

విస్సన్నపేట,ఆగష్టు 12 (వార్తాప్రభ) : అధికారం ఉన్నా లేకున్నా అంతఃకరణ శుద్ధితో ఆత్మ ప్రబోధానుసారం తాము నమ్మిన రాజకీయ పార్టీ కొరకు గుండెలో నిండిన అభిమానమనే జీతంతో జీవితమంతా అహర్నిశలు పనిచేసే ఒకే ఒక్క వ్యక్తి పోరాటయోధుడైన కార్యకర్త అని చెప్పాలి. ఎలాంటి ఫలితం ఆశించని కార్యకర్త తాను అభిమానించే పార్టీ కొరకు లేదా నాయకుని కొరకు టైం తో సంబంధం లేకుండా అన్నం తినాలనే ఆలోచన కూడా లేకుండా ఎండనక వాననక రేయనక పగలనకా పోస్టర్లు అంటించిన ఫ్లెక్సీలు బ్యానర్లు కట్టిన డిజె సౌండ్స్ మధ్య నృత్యం చేసిన అది పాల వంటి స్వచ్ఛమైన మనసుతో చేసేదని చెప్పవచ్చు. అలాంటి కార్యకర్తలకు గ్రామాలలో ఉన్న ముఖ్య నాయకులు అండగా ఉంటూ ఉంటారు. అధికారం ఉన్నా లేకున్నా తాము నమ్మిన రాజకీయ పార్టీని కొరకు తమ కుటుంబానికి భరోసా ఇచ్చే నాయకుడు తన ఊరిలో ఉన్నాడని ధైర్యంతో కార్యకర్తలు గుండెల మీద చేయి వేసుకొని ప్రశాంతంగా నిద్రపోవడం జరుగుతుంది. తనకే కష్టం వచ్చినా నన్ను కాపాడటానికి మా నాయకుడు ఉన్నాడు అనే మనోధైర్యంతో ఉండటం జరుగుతుంది . తాము నివసించే పరిసరాలలో అర్హులైన ప్రజానీకానికి ప్రభుత్వ పథకాల కొరకు దరఖాస్తులు నింపటం సంబంధిత కార్యాలయాలలో అప్పజెప్పటం స్వచ్ఛందంగా చేస్తూ ఉంటారు. రాబోయే ఎన్నికలకు లబ్ధి పొందిన ప్రజానీకం తమ పార్టీకి ఓటు వేస్తారనే నమ్మకంతో వార్డు స్థాయి నుండి గ్రామస్థాయి గ్రామస్థాయి నుండి మండల స్థాయికి మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి జిల్లా స్థాయిల నుండి రాష్ట్ర స్థాయికి ఈ విధంగా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలను వారి యొక్క అనుభవాలతో అనుబంధాలతో తాము నమ్ముకున్న పార్టీ గెలిచేందుకు కలిసికట్టుగా ముందుకు అడుగు వేయడం జరుగుతుంది. వార్డు స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి లిసహకారం అనే చైన్ లింకు ముందుకు వెళుతున్నంతకాలం విజయం వారితోనే ఉంటుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. లింకు తెగిందంటే సహాయ నిరాకరణ ఆటోమేటిక్ గా ఊహించని విధంగా జరిగే పరిస్థితి ఉంటుంది . ఒకసారి తప్పటడుగు పడితే సరిదిద్దుకునేందుకు ఎంతో కాలం పడుతుందని మేధావి వర్గం అంటుంది. ఆప్యాయతతో కూడిన పలకరింపుతో కొండనైనా కరిగించవచ్చని పెద్దల మాటగా చెప్పవచ్చు.సోషల్ మీడియా లేని కాలంలో 1960 సంవత్సర కాలంలో ఈరోజు జరిగిన సంఘటన రెండు రోజుల తర్వాత ఆనాడు దినపత్రికలలో కట్టే కొట్టే తెచ్చే అన్న సంక్షిప్త సమాచారంతో న్యూస్ వచ్చేది . ఆనాడైనా ఈనాడైనా మరేనాడైనా ఇప్పటికీ కొన్ని గ్రామాలలో న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మరియు న్యాయస్థానానికి వెళ్లకుండా గ్రామ పెద్దల సమక్షంలో తమ సమస్యలు చెప్పుకొని శాంతియుతంగా పరిష్కరించుకోవడం జరుగుతూనే ఉన్నది. ఆయా గ్రామాల కట్టుబాట్లను గౌరవిస్తూ తరువాత వచ్చిన వారు కూడా ఫాలో అవ్వడం జరుగుతుంది. చట్టం న్యాయం ధర్మం వీటిలో చట్టాన్ని గౌరవిస్తూ ధర్మంగా ఇరు వర్గాలకు న్యాయం చేసే పెద్దలు గ్రామాలలో ఉండబట్టే అత్యధికులు సంతోషంగా ఉండటానికి ప్రధాన కారణం అని కోసమేరుపు అని అనుకుంటున్నారు.

లక్ష్మీపురం ఉన్నత పాఠశాలకు11000/- ఆర్థిక సహాయం అందజేత

కృత్తివెన్ను,ఆగష్టు 12 (వార్తాప్రభ) : మండలంలో లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్యప్రకాష్ నకు బంధువు అయిన తూర్పుగోదావరి జిల్లా వాస్తవ్యులు గోదాసి స్వామి నాయుడు మరియు ఆయన సతీమణి భార్గవి వారి మామ, అత్త లైన స్వర్గీయ యాళ్ల కృష్ణమూర్తి మరియు వెంకటనారాయణమ్మ దంపతుల జ్ఞాపకార్థం పదివేల రూపాయలను ఫిక్స్డ్ డిపాజిట్ చేసి ప్రతి సంవత్సరం ఆ పాఠశాలలో పదవ తరగతి టాపర్ నకు డిపాజిట్ చేయబడిన దానికి వచ్చే వడ్డీని ఇవ్వవలసిందిగా కోరడమైనది. ఈ సంవత్సరం పాఠశాలకు టాపర్ గా నిలిచిన విద్యార్థికి వెయ్యి రూపాయలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జగన్మోహన్ రావు,విద్యా కమిటీ చైర్మన్ కొప్పర్తి భాస్కరరావు, సౌదుల కృష్ణ, కొప్పర్తి ఏసు, రంగారావు, శివకృష్ణ, శివ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని, దాతలను అభినందించారు.

స్వచ్ఛ విస్సన్నపేట గ్రామపంచాయతీ ను చేస్తాం

- సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు

విస్సన్నపేట,ఆగష్టు 12 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు స్వచ్ఛ విస్సన్నపేట గా రూపుదిద్దుతామని గ్రామ సర్పంచ్ సాదు పాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు మీడియా సమావేశంలో అన్నారు. గ్రామ కార్యదర్శి హరికృష్ణ ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రభుత్వ వైద్యశాల పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజానీకానికి డ్రైనేజీ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించినట్లు ఆమె తెలియజేశారు.

విద్యార్థులకు లయన్స్ ప్రోత్సాహకాలు..

హనుమాన్ జంక్షన్,ఆగష్టు 12 (వార్తాప్రభ) : విద్యాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు లయన్స్ క్లబ్ ద్వారా సహకారం అందిస్తున్నామని అధ్యక్షుడు కల్లేపల్లి నారాయణరావు తెలిపారు. ఆరుగురు హైస్కూల్లో 6 నుంచి 10 తరగతి వరకు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మేడికొండ బుచ్చి పాపయ్య అందజేసిన నగదు పురస్కారాలను సోమవారం పంపిణీ చేశారు. హైస్కూల్ పూర్వ విద్యార్థులుగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబు సహకారంతో హైస్కూల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని మేడికొండ బుచ్చిబాపయ్య హామీ ఇచ్చారు. వాలీబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులకు క్రీడా వస్తువులు సమకూర్చుకునేందుకు ఆర్థిక సహకారం అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా శ్రీనివాసరావు ను ఎంపిక చేసి నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దుర్గాప్రసాద్, అక్కినేని రాఘవేంద్రరావు, నందిగం స్వామి, అక్కినేని శ్రీనివాస్ పణీంద్ర , మూల్పూర్ సురేంద్ర కుమార్ ,రవీంద్రనాథ్ చౌదరి, మాకినేని శ్రీనివాసరావు, తదితర లయన్స్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మయూరి శ్యామ్ దాతృత్వంతో అన్నదాన కార్యక్రమం

గూడూరు,ఆగష్టు 12 (వార్తాప్రభ) : సేవా తత్పరులు, అన్నదాన ప్రియులు డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న యెప్మా సౌజన్యంతో మైఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహం లోని నిరాశ్రయులకు ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలుపుతూ నెలలో ఒక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ నేను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు , నా తల్లిదండ్రులు బండి కృష్ణయ్య వనమ్మ ల దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ & బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ సతీమణి మహేశ్వరి, మరియు కేర్ టేకర్ రమేశ్ లు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కె. ఎస్. టీ. కుమార్ పుట్టినరోజు వేడుక సెంట్రల్ నియో జకవర్గ శాసనసబ్యుడు బోండా ఉమామహేశ్వరరావు గృహంలో జరిగింది. ఎం.ఎల్.ఏ. బొండా ఉమామ హేశ్వరావు కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు. వేడుకలో మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్ జనరల్ సెక్రెటరీ వేణు, బీసీ సెల్ మీడియా శరన్ సాయి తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

-విజయవాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) :

సామాజిక ఇతివృత్తాలే శింగమాల సుబ్రమణ్యం కథలు

- "వెలుగుపూలు" ఆవిష్కరణ సభలో వక్తలు

వెలగపూడి,ఆగష్టు 12 (వార్తాప్రభ) : మానవ జీవన సంఘర్షణను, సామాజిక సమస్యలనే ఇతివృత్తాలుగా కథలు రాసిన శింగమాల సుబ్రహ్మణ్యం ప్రతిభావంతమైన రచయిత అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ రచయిత, రాష్ట్ర సచివాలయ అధికారి శింగమాల సుబ్రహ్మణ్యం రాసిన కథలసంపుటి "వెలుగుపూలు" పుస్తకావిష్కరణ సభ సోమవారం వెలగపూడిలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ఏపి సచివాలయం ఐదో బ్లాక్ (రహదారులు, భవనాల శాఖ) లోని రూమ్ నంబర్ 212 లో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ప్రజాశక్తి బుక్ హౌస్ వర్కింగ్ ఎడిటర్ వొరప్రసాద్, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ సిఈఓ గుత్తా హరిసర్వోత్తమ నాయుడు విచ్చేశారు. సభకు ఆం.ప్ర. సచివాలయ సాంస్కృతిక సంఘం అధ్యక్షులు డి. స్వర్ణరాజు అధ్యక్షత వహించారు. ఏపి రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి పి. శ్రీక్రిష్ణ, పురపాలకశాఖ సహాయకా ర్యదర్శి టి. వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. సాహిత్యాభిమానులు, కథాప్రియులు సభలో పాల్గొని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కథ రాయడం వెనుక వుండాల్సిన ప్రతిభ, పరిశీలన శింగమాల సుబ్రమణ్యంకు వుందన్నారు. జీవితాన్ని, సమాజాన్ని విస్తృతంగా అధ్యయనం చెయ్యడం, ముఖ్యంగా మనుషుల వ్యక్తిత్వాల్ని నిశితంగా, లోతుగా పరిశీలించడం ఆయన ప్రత్యేకత అన్నారు. ఉత్తమ మానవ సంస్కారానికి "వెలుగుపూలు" కథలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. మానవ సంస్కారంగా, సమాజ సంస్కృతిగా నిలదొక్కుకుని ఉన్నత మానవ సంబంధాలను నిర్మిస్తాయన్నారు. శింగమాల సుబ్రహ్మణ్యం రాసిన 'వెలుగుపూలు' కథా సంపుటిలో 16 కథలు మనకు ఒక కొత్త అనుభవాన్ని అందిస్తాయ న్నారు. ఈ సంపుటిలోని 'పర్యావరణ స్నృహ' కథ వీటిలో పైచేయిగా కనబడుతుందన్నారు. ప్రకృతి విధ్వంసానికి కారణమయ్యే 'కెమికల్' కంపెనీల కాలుష్యం, సహజ వనరుల కోసం సముద్ర తీరప్రాంతాలను ఆక్రమించుకుంటున్న వ్యాపార సంస్కృతిపై శక్తివంతమైన నిరసన కథల్లో చూస్తామన్నారు. ప్రకృతి పట్ల అమితమైన ప్రేమ ఈ కథల నిండా పరుచుకుని మనల్ని ఆకర్షిస్తుందన్నారు. ఈ సంపుటిలోని తొలి కథ 'ఓ కడలి కథ' కాగా, 'శిథిలగీతం' కథ కల్లుగీత కార్మికుడి కుటుంబానికి చెందిన హృదయ విదారక జీవిత దృశ్యమన్నారు. ఇంకా ఈ సంపుటిలో నిరుద్యోగం, మద్యం ప్రభావంతో జీవితాలు నాశనం కావడం, సముద్రతీర గ్రామాలు ఎదుర్కొనే తుఫాను బాధలు, కులవివక్ష, మూఢ నమ్మకాలు, పెత్తందారీ వర్గాల ఆధిపత్య భావజాలాలు వంటి కథాంశాలు పాఠకులను ఆలోచింపజేస్తాయన్నారు. 'మామా!%౫% నేను ధర్మ విధ్వంసకుణ్ణా?' కథ భారతంలోని ఘటోత్కచుడి పాత్ర అంతఃసంఘర్షణను ఇతివృత్తంగా చేసుకుని రాసిందన్నారు. సమకాలీన సామాజిక అంశాల పట్లే గాక పురాణాల పట్ల కూడా శింగమాల సుబ్రమణ్యంకు నిశితమైన పరిశీలన, అవగాహన, అధ్యయనం ఉన్న విషయం మనకు ఈ కథ పట్టిస్తుందన్నారు. 'వెలుగుపూలు' కథలు ఎంతో సంయమనంగానూ, అవసరమైనప్పుడు తగిన ఆవేశంగానూ ఆయా కథల్లోని పాత్రలను సహజరీతిలో చిత్రించారన్నారు. మధ్య మధ్యలో నెల్లూరు జిల్లా గ్రామీణ ప్రాంతాల మాండలిక పదాలు పలకరిస్తూ పాఠకుడికి ఆహ్లాదం కలిగిస్తా యన్నారు. ఈ సంపుటికి శీర్షికగా పెట్టిన 'వెలుగుపూలు' దీపావళి పండగనాడు పేల్చే టపాసుల కాలుష్యంపై రాసిన కథ అన్నారు. రచయితకు ఇది తొలిసంపుటి అయినా, ఈ కథలన్నీ ప్రముఖ పత్రికల్లో ప్రచురితమై, పాఠకుల ఆదరణ పొందినవేనన్నారు. మరిన్ని ఆలోచిం పజేసే ఇతివృత్తాలతో ఎన్నో కథలు ఈ రచయిత నుంచి వస్తాయని ఆశా భావం వ్యక్తంచేశారు. రచయిత శింగమాల సుబ్రమణ్యం స్పందిస్తూ, ప్రపంచీకరణకు తమ ప్రాంతం ప్రయోగశాలగా మారడం విచారకర మన్నారు. రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధమైన హక్కులను ఎవరూ హరించకూడదన్నారు. తన అనుభవాలను, పరిశీలనలను మానవీ యకోణంలో కథలుగా రాశానన్నారు. తనను ఎంతగానో ప్రోత్సహిస్తున్న పత్రికలకు, పాఠకులకు, సహోద్యోగులు, మిత్రులు, కుటుంబ సభ్యుల అందరికీ శింగమాల సుబ్రమణ్యం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆలపించిన గేయాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

బరువు తగ్గాలంటే కోడి గుడ్లు ఇలా తినండి..

ARTHAPRABHA HEALTH

వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు

బరువు తగ్గాలని గుడ్లను తింటున్నారా.. అయితే.. ఎలా కోడిగుడ్లు తింటే మంచిదో తెలుసుకోండి.సరైన బరువుతో ఉంటే ఆరోగ్య సమ-స్యలు దూరం చేసుకోవచ్చు. అందుకే, సరైన బరువుని మెంటెయిన్ చేయాలి. దీనికోసం వర్కౌట్ చేయడంతో పాటు పోషకాహారం తీసుకోవాలి. అప్పుడప్పుడు ఉపవాసం ఉంటారు. నిజానికీ బరువు తగ్గాలనుకునేవారు గుడ్లు తింటారు. ప్రోటీన్స్ ఎక్కువగా ఉన్న గుడ్లు తింటే చాలా లాభాలున్నాయి. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గుతారు. అయితే, వీటిని తినేటప్పుడు కొన్ని పొరపాట్లు చేయొద్దు. అవేంటో తెలుసుకోండి.

కేలరీలు లెక్కించడం.. బరువు తగ్గాలనుకుంటే కేలరీలను లెక్కించడం కూడా చాలా ముఖ్యం. బరువు తగ్గాలనుకుంటే కేలరీలు తక్కువగా ఉండే ఆహారాన్ని ఎంచుకోవాలి. అందుకోసం గుడ్లని ఉడికించి తీసుకోవడం మంచిది.

వేరే పదార్థాలతో కలిపి తినడం.. గుడ్లని వేరే పదార్థాలతో కలిపి తినడం కూడా మంచిది కాదు. బరువు తగ్గేందుకు ఉపయోగపడే ఆహారపదార్థాలతో తీసుకోవడం మంచిది. బరువు తగ్గాలనుకుంటే కూరగాయలతో కలిపి తినండి. ఫైబర్, హెల్దీ ఆకుపచ్చ కూరగాయలు బచ్చలికూర, టమాటాలు, బెల్పెప్పర్స్తో కలిపి తినండి.

గుడ్లు ఉడికించడం.. అదే విధంగా, వీటిని ఉడికించినప్పుడు ఎక్కువ సమయం ఉడికిస్తే యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్ తగ్గుతాయి. గుడ్లని ఎక్కువ టెంపరేచర్లో ఉడికిస్తే వాటిలోని కొలెస్ట్రాల్ ఆక్సిడైజ్ చేయబడి ఆక్సిస్టెరాల్స్ని ఉత్పత్తి చేస్తుంది. ఇది గుండెజబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది.

నూనె.. గుడ్లని వండేటప్పుడు మామూలు నూనె వాడితే దాని వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుంది. కేలరీలు పెరుగుతాయి. అలా కాకుండా కొబ్బరినూనె వాడొచ్చు. ఇందులో సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్ ఉంటుంది. దీని వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుంది. గుండె సంబంధిత సమస్యలు పెరుగుతాయి. కొబ్బరినూనెలో సంతృప్త కొవ్వు ఉండదు. బరువు తగ్గడానికి ఇది చాలా హెల్ప్ చేస్తుంది.

పచ్చసొన .. గుడ్డులోని పచ్చసొన తింటే కొవ్వు పెరుగుతుందనే అపోహ ఉంది. అందుకే, చాలా మంది దీనిని తినరు. పచ్చసొనలో కొలెస్ట్రాల్ ఉన్నప్పటికీ, ఇది ట్రాన్స్ఫ్యాట్స్, సంతృప్త కొవ్వులు కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచవు. అంతేకాకుండా, ఇది విటమిన్ బి2, బి12, డి వంటి హెల్దీ పోషకాలతో, ఫోలేట్, ఫాస్పరస్, సెలీనియం, కాల్షియం, జింక్ వంటి ఖనిజాలతో నిండి ఉంటుంది. పచ్చసొన తినకపోతే వీటన్నింటిని మిస్ అవుతారు

ఈ బనానా హెయిర్ప్యాక్తో జుట్టు పొడుగ్గా పెరుగుతుంది..

జుట్టు అందంగా, ఆరోగ్యంగా ఉండాలంటే ఓ బెస్ట్ హెయిర్ మాస్క్ హెల్ప్ చేస్తుంది. మరి ఆ హెయిర్ మాస్క్ ఎలా తయారు చేస్తారో తెలుసుకోండి.జుట్టు ఆరోగ్యంగా, అందంగా ఉండాలని అందరూ అనుకుంటారు. కానీ, అనేక కారణాల వల్ల చాలా మందికి జుట్టు బలహీనమై పొడిబారడం, జుట్టు రాలడం, చిట్లడం వంటి సమస్యలుంటాయి. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే జుట్టు ఆరోగ్యం పాడవుతుంది. అలా కాకుండా ఉండాలంటే పోషకాలు తీసుకోవడంతో పాటు వారానికి ఓ సారి హెయిర్ మసాజ్ చేయడం, ప్యాక్ అప్లై చేయడం చేయాలి. దీని వల్ల జుట్టు మెరుస్తూ, ఆరోగ్యంగా ఉంటుంది. అందుకోసం కావాల్సిన పదార్థాలు, వాటి వల్ల కలిగే బెనిఫిట్స్ గురించి తెలుసుకోండి.

అరటిపండు.. అరటి పండ్లు చాలా ఈజీగా ఏ సీజన్లో అయినా దొరుకుతాయి. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి సెల్ డ్యామేజీని నివారిస్తాయి. దీంతో జుట్టు తెల్లబడడం, పొడిబారడం, జుట్టు చిట్లడం వంటి సమస్యలు ఉంటాయి. చుండ్రుని దూరం చేయడంలో కూడా అరటిపండు హెల్ప్ చేస్తుంది.

పెరుగు.. పెరుగులో ప్రోటీన్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ బి5, విటమిన్ డిలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి జుట్టు పెరుగుదలకి హెల్ప్ చేస్తాయి. దీనిని రాయడం వల్ల జుట్టు సహజంగా కండిషన్ అవుతుంది. ఇందులోని యాంటీని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చుండ్రుని దూరం చేసి దురదని తగ్గిస్తాయి.

ప్యాక్ని ఎలా తయారు చేయాలి.. ఓ అరటిపండుని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇప్పుడు దానికి 2 టేబుల్ స్పూన్ల పెరుగు, 1 టీ స్పూన్ తేనె వేసి మిక్సీలో వేయాలి. ఇప్పుడు జుట్టు కుదుళ్ళకి ఆ మాస్క్ని అప్లై చేయాలి. 20 నిమిషాల తర్వాత క్లీన్ చేయండి. ఇది జుట్టు మెరుస్తూ, మృదువుగా చేయడానికి హెల్ప్ చేస్తుంది. రెగ్యులర్గా అప్లై చేస్తే చాలా రిజల్ట్స్ ఉంటాయి.

నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పాలేరును అవుతా - మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు,ఆగష్టు 12 (వార్తాప్రభ) : నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పాలేరును అవుతానని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు. ముసునూరు మండలం, గోపవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభించిన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గతంలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడంతో అదే గ్రామానికి చెందిన ఎన్, ఆర్, ఐ, కే, శివ 60 వేల ఆర్థిక సహాయంతో మరమ్మత్తులు చేపట్టిన పిమ్మట శనివారం సాయంత్రం 4 గంటలకు పునఃప్రారంభించిన మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిషత్ కోసం ఎన్నో వేలకోట్లు ఖర్చు చేస్తుందని, దీన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, అంతే కాకుండా నేను ఈ నియోజ కవర్గానికి పెద్ద పాలేరులా పనిచేస్తానని ఏ కష్టం వచ్చినా నా దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కార మార్గం చూపుతానని తెలిపారు, నియోజ కవర్గంలోని అన్ని రోడ్లు ఎన్, ఆర్, జీ, ఎస్, మరియు వన సంరక్షణ నిధులతో త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం ఖజానా మొత్తం కాళీ చేసి ఇచ్చిందని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అనుభవం చిత్త శుద్ధితో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడు సొంత ఇల్లు ఉండాలనే దృడ సంకల్పంతో ఉంది వచ్చే మార్చిలో ఇల్లు కట్టుకొనే ప్రతీ ఒక్కరికీ 4.30 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తుందని, దీన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రానున్న 5 సంవత్సరాలో రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఇల్లు లేని పేదవాడు ఉండకూడదని ప్రభుత్వ లక్ష్యం అని, దీన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడివాడ అభివృద్ధికి నేను చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజలు ఆశీర్వదించాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ 35వ వార్డులో 500 మందితో.. శ్రమదానం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే రాము..
- ప్రజలతో కలిసి డ్రైనేజీలు, రోడ్ల వెంబడి చెత్తను స్వయంగా తొలగించిన ఎమ్మెల్యే..

గుడివాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : ఎమ్మెల్యే వేనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ 35 వ వార్డులో శ్రమదానం.. ఐ లవ్ గుడివాడ కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదిక నుండి 35వ వార్డు రాయల అప్పారావు వీధి వరకు సామాజిక, స్వచ్ఛంద, సేవా సంస్థల సభ్యులు, విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రతపై ఎమ్మెల్యే రాము అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలతో 35వ వార్డులోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీలలో, రోడ్ల వెంబడి ఉన్న చెత్తను ఎమ్మెల్యే రాము స్వయంగా తొలగించారు. ఎండ వేడిని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే రామునే స్వయంగా పరిసరాలను శుభ్రం చేస్తుండటంతో.. విద్యార్థులు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు శ్రమదానంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ వ్యవస్థలన్నీ సర్వనాశనమైన ఆంధ్రప్రదేశ్ ను గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో కష్టపడుతున్నారనీ,వారి స్ఫూర్తితో మన ఊరును, మనమే బాగు చేసుకోవాలనీ ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. నేడు 5వందల మందితో.... ఒక ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి.... రోడ్డపై కనీసం దుమ్ము కూడా లేకుండా ప్రజలకు అప్పగించామని, చంద్రబాబు స్ఫూర్తితోనే తాము ఐ లవ్ గుడివాడ ప్రాజెక్ట్ ను ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళుతున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజల్లో స్ఫూర్తి కలిగించేలా గుడివాడ వ్యాప్తంగా జన్మ భూమి, శ్రమదానం కార్యక్రమాలు నిర్వహిస్తామని, మన పరిసరాలను శుభ్రం చేసుకునే, శ్రమదానం అంటే తనకు ఎంతో ఇష్టమని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పురపాలక సంఘ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, జనసేన పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, బిజెపి అధ్యక్షుడు ఎర్రపోతు అర్జున్, 35 వార్డు పెద్దలు, లయన్స్ క్లబ్, భారత్ వికాస్ పరిషత్, వాకర్స్ అసోసియేషన్, రోటరీ క్లబ్, పలు కళాశాలల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, పలు స్వచ్ఛంద, సామాజిక, సేవా సంస్థల సభ్యులు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

కొడాలి నానికి బిగుస్తున్న ఉచ్చు? కేసినో సహా రెండు కేసుల్లో...!

విజయవాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : ఏపీలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఓ రేంజ్ లో కొనసాగిన ఆ పార్టీ నేతల హవా ఇప్పుడు కనుమరుగైంది. అంతే కాదు అప్పట్లో అధికారంతో రెచ్చిపోయిన సదరు నేతలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. ఇదే క్రమంలో గుడివాడ మాజీ ఎమ్మెల్యే అయిన మాజీ మంత్రి కొడాలి నానికి కూడా చుక్కలు కనిపిస్తున్నాయి. అప్పట్లో కేసినో నిర్వహించినా, ప్రత్యర్థులపై క్యాడర్ తో దాడులు చేయించినా అడిగేవారు లేరు. కానీ ఇప్పుడు అవే కేసుల్ని పోలీసులు వెలికితీస్తున్నారు. గుడివాడలో వైసీపీ నేతలకు ఉచ్చు బిగిస్తోంది. టీడీపీ నేతలు, పార్టీ ఆఫీస్ లపై గతంలో వైసీపీ నేతలు చేసిన దాడుల కేసులు పోలీసులు వెలికితీస్తున్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును కొడాలి నాని అనుచరులైన వైసీపీ నేతలు పలుమార్లు బెదిరించారు. ఇదే క్రమంలో రంగా వర్ధంతిలో పాల్గొనారాదని ఫోన్లో వైసీపీ నేతలు బెదిరించారు. 2022 డిసెంబరు 25న టీడీపీ ఆఫీస్ లో ఉన్న రావి, ఇతరనేతలపై కత్తులు, కర్రలు, ఇనుపరాడ్లు, పెట్రోల్ ప్యాకెట్లతో దాడులకు పాల్పడ్డారు ఈ ఘటనలో వైసీపీ నేతలకు అప్పటి సీఐ గోవిందరాజులు కొమ్ముకాసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులు వీడియో ఫుటేజ్ సేకరించారు. ఈ దాడుల్లో పాల్గొన్న కొడాలి నాని అనుచరులు మెరుగుమాల కాళీ, మరో 22 మంది ఇతర వైసీపీ నేతలపై ప్రస్తుతం కేసులు నమోదయ్యాయి. 149, 143, 144, 146, 188, 427, 506 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మరోవైపు గతంలో కే కన్వెన్షన్ క్యాసినో వ్యవహారంపై టీడీపీ నిజనిర్ధారణ కమిటీ వేసింది. 2022 జనవరి 21న గుడివాడ వచ్చిన నిజ నిర్ధారణ కమిటీపైనా వైసీపీ నేతలు దాడులకు పాల్పడ్డారు. కార్లు, ఫర్నిచర్ ధ్వంసం చేసిన ఘటనల్లో అప్పటి పోలీసులు చర్యలు తీసుకోలేదు. అప్పటి కేసుల్ని వెలికితీసి ఇందులో కొడాలి నాని పాత్రను నిరూపించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

బెరాక సంస్థ అధినేత సత్యనారాయణ సంస్మరణ సభ!!!

- ఘనంగా నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

మచిలీపట్నం,ఆగష్టు 12 (వార్తాప్రభ) : బెరాక వ్యవస్థాపకులు బ్రదర్ బట్లంకి సత్యనారాయణ సంస్మరణ సభను సోమవారం హుస్సేన్ పాలెం నందు స్వస్థలములో ఘనంగా నిర్వహించారు. ఈ సంస్మరణ సభలో పలువురు ప్రముఖులు సత్యనారాయణ దైవ సేవ కార్యక్రమమును గురించి ప్రసంగించి ఘనంగా నివాళులర్పించారు. దైవజనులు సత్యనారాయణ దైవ పరిచర్యను పలువురు పాస్టర్లు కీర్తించారు. బ్రదర్ సత్యనారాయణ సంస్మరణ సభ సందర్భంగా ఆయన కుమారుడు కిరణ్ పాల్ విషాద మనసుతో తండ్రి యొక్క జ్ఞాపకాలను ఆయన సేవలను బెరాక మందిర విశ్వాసులకు, ప్రజలకు తెలియజేశారు. బ్రదర్ సత్యనారాయణ సంస్మరణ సభను ఉద్దేశించి మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కు చెందిన వీరాస్వామి ,బాపనమ్మ దంపతులకు ఐదవ కుమారుడు సత్యనారాయణ అని అన్నారు.తన తండ్రి సత్యనారాయణకు చిన్నతనం లోనే నరాల బలహీనత రావటంతో అందత్వం సంక్రమించిందనీ సనాతన కుటుంబంలో జన్మించటం చిన్నతనం నుండే భక్తి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు అని అందత్వంతో నిరాశ, నిట్టూరుపులతో జీవితం కొనసాగించారనీ వివరించారు. బ్రాహ్మణ సోదరుడు సత్యనారాయణకు క్రైస్తవ మతంలో చేరి బ్లైండ్ స్కూల్లో విద్యనభ్యసించి అక్కడ వారితో కలిసి దేవుని పరిచర్య చేయవచ్చు కదా అని సలహా ఇచ్చారని అనేక సార్లు ఆ సన్నివేశాన్ని కుటుంబ సభ్యులతో తన తండ్రి పంచుకున్నారని తెలిపారు. అప్పటినుండి ఆయన ఎన్నో ఒడిదుడుకులతో క్రైస్తవంలోకి మారి మారు మనసు పొంది మచిలీపట్నం మెయిన్ రోడ్ జిల్లా కోర్టు సెంటర్ లోని పాత పెంకుటిల్లు స్థలమును తీసుకొని దానిలో దైవమందిరాన్ని నిర్మించారు అని కిరణ్ పాల్ తెలిపారు. మొదటిగా ఇద్దరితో ప్రారంభించిన సేవ దినదినాభివృద్ధి చెందుతూ నేటికీ వేలమంది మందిరంలో ఉన్నారని అన్నారు. ప్రజలకు సేవ చేయటానికి పలు బ్రాంచ్ లను స్థాపించారు అని, నేడు బెరాకా సంస్థలు నగరంలో, మండలంలో పలు బ్రాంచీలు, విద్యాసంస్థలు, ఆర్ఫన్ వసతి గృహాలు నిర్మించి ప్రజలకు పలు సేవలను అందిస్తున్నారు అని అన్నారు. అందరి చేత అంధుడని తృణీకరించబడిన, అనారోగ్యవంతుడును అడుగడుగునా దేవుడు ఆయనను నడిపిస్తున్నాడని తన తండ్రి సత్యనారాయణ పూర్తిగా విశ్వసించేవారనీ అన్నారు. ఇటీవల తన తండ్రి బట్లంకి సత్యనారాయణ మహిమ ప్రవేశం చేశారని ఆయన ఆత్మ పునర్జీవుడై యేసు రెండవ రాకకు ఎదురు చూస్తుందని ఆయన భౌతికంగా మనతో లేకపోయినా ప్రతి ఒక్కరి మనసుల్లో సజీవంగా ఉన్నారని గుర్తు చేశారు కిరణ్ పాల్ . బట్లంకి సత్యనారాయణ కుమారుడు కిరణ్ పాల్ తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అనేకమంది పేదలకు ఉచిత విద్య, వైద్య ను అందిస్తూ ఆదర్శప్రాయంగా నిలిచారు. అనేక సేవా కార్యక్రమం చేపట్టి ఎంతోమంది పేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు నేటికీ చేయూత అందిస్తున్నారు. కిరణ్ పాల్ ఆంధ్రప్రదేశ్ లోనే కాక తెలంగాణ రాష్ట్రంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. బ్రదర్ సత్యనారాయణ సంస్మరణ సభ లో నగరానికి చెందిన ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, ప్రముఖ పాస్టర్లు, విశ్వాసులు, కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 16 నుంచి రెవిన్యూ గ్రామ సభలు

మైలవరం,ఆగష్టు 12 (వార్తాప్రభ) : మండలంలో ఆగస్టు 16వ తేదీ నుంచి రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించనున్నట్లు స్థానిక తహశీల్దార్ జి. బాలకృష్ణ రెడ్డి సోమవారం ప్రకటన లో తెలిపారు.ఈ గ్రామ సదస్సు లకు తహశీల్దార్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్,మండల, గ్రామ సర్వేయర్లు, రిజిస్ట్రేషన్ ప్రతినిధి,ఆయా గ్రామ రెవిన్యూ అధికారులు,అటవీ శాఖ, దేవాదాయ శాఖ అధికారులు హాజరు కానున్నట్లు తెలియజేశారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామసభ జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. 16వ తేదీన మొరుసుమిల్లి(గ్రామ సచివాలయంలో),17న చంద్రగూడెం గ్రామ సచివాలయం -1, అలాగే 20వ తేదీ మైలవరం గ్రామ సచివాలయం -2, 22వ తేదీ పొందుగల గ్రామ సచివాల యం,24వ తేదీ వెల్వడం గ్రామ సచివాలయం-2, 27న తోలుకోడు గ్రామ సచివాలయంలో,29న కనిమెర్ల అంగన్వాడీ కేంద్రం దగ్గర (కనిమెర్ల), 31వ తేదీ జంగాలపల్లె అంగన్వాడీ కేంద్రం (జంగాలపల్లి), సెప్టెంబర్ 3వ తేదీ పుల్లూరు గ్రామ సచివాలయం-1, 5వ తేదీ వెదురుబీడెం అంగన్వాడీ కేంద్రం దగ్గర (వెదురుబీడెం),10న ములకల పంట అంగన్వాడీ కేంద్రం(ములకల పంట) 12న దాసుళ్లపాలెం మండల ప్రాథమికోన్నతపాఠశాల దగ్గర,17వ తేదీన సబ్జపాడు రామాలయం దగ్గర, 19న టి.గన్నవరం అంగన్వాడి కేంద్రం వద్ద,21న గణపవరం గ్రామ సచివాలయం వద్ద,24న చంద్రాల గ్రామ సచివాలయం వద్ద,26వ తేదీ కీర్తి రాయునిగూడెం గ్రామ సచివాలయం వద్ద గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ వెల్లడించా రు.

ఆ హీరోయిన్‌ను బాగా ఇష్టపడ్డ అల్లు అర్జున్?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్టైలిష్ స్టార్‌గా ఎందుకు పేరుతెచ్చుకున్నారంటే అందరూ ఆయన స్టైల్ నే అనుసరిస్తారు కాబట్టి. యువతో ప్రత్యేకమైన క్రేజ్ ను సొంతం చేసుకున్న బన్నీ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో పుష్ప2 షూటింగ్ లో పాల్గొంటున్నారు. రామోజీ ఫిలింసిటీలో దీనికి సంబంధించిన సెట్ లో షూటింగ్ జరుగుతోంది. డిసెంబరు ఆరోతేదీన ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు. దీనితర్వాత నెల్సన్ దిలీప్ కుమార్ లేదంటే త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో సినిమా చేసే అవకాశం ఉంది. సినిమాల్లో అవకాశాలిప్పించారు సినిమా సినిమాకు తనను తాను మెరుగుపరుచుకుంటూ వస్తోన్న అల్లు అర్జున్ తన తోటి నటి కేథరిన్ ను బాగా ఇష్టపడ్డారు. అంతేకాదు.. ఆమెకు వరుసగా సినిమాల్లో అవకాశాలిప్పించారంటూ గతంలో వార్తలు కూడా వచ్చాయి. వరుణ్ సందేశ్ హీరోగా వచ్చిన చమ్మక్ చల్లో చిత్రం ద్వారా మళయాళ పరిశ్రమ నుంచి తెలుగు పరిశ్రమలోకి కేథరిన్ థెరిసా ప్రవేశించింది. ఇద్దరమ్మాయిలతో సినిమాలో బన్నీ పక్కన రెండో హీరోయిన్ గా నటించింది. ఆ తర్వాత పైసా, నేనే రాజు నేనే మంత్రి, గౌతమ్ నంద, సరైనోడు, వదలడు, వరల్డ్ ఫేమస్ లవర్, బింబిసార సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. రూమర్ రావడంతో అవకాశాలివ్వలేదు అల్లు అర్జున్ గోన గన్నారెడ్డి పాత్ర చేసిన రుద్రమదేవి సినిమాలో ఆయనకు జోడీగా అన్నాంబిక పాత్రలో కేథరిన్ నటించింది. అల్లు అర్జున్ తనకు జోడీగా ఇలా మూడు సినిమాల్లో కేథరిన్ ను తీసుకోవడంతో తెలుగు సినీ పరిశ్రమలో అల్లు అర్జున్ కేథరిన్ పై మనసు పడ్డారంటూ జోరుగా వార్తలు షికారు చేశాయి. ఎప్పుడైతే బయట ఇలాంటి రూమర్ వ్యాపించిందో అప్పటినుంచి బన్నీ తన సినిమాల్లో కేథరిన్ కు అవకాశం ఇవ్వడం ఆపేశారు. తనను బాగా ఇష్టపడటంవల్లే బన్నీ ఆమెకు అవకాశాలిప్పించారంటూ సామాజిక మాధ్యమాల్లో పుకార్లు కూడా వచ్చాయి.

నిశ్చితార్థం తర్వాత అక్కడికి వెళ్లిపోతున్న సమంత?

మయోసైటిస్ వ్యాధి సోకడంతో చికిత్స తీసుకునేందుకు ఏడాదిన్నరకు పైగా సినిమాలకు సమంత విరామం ప్రకటించింది. అయినప్పటికీ తెలుగులో అగ్ర కథానాయికగా కొనసాగుతోంది. సినిమాల్లో బిజీ అవ్వాలని ప్రయత్నాలు చేస్తుండగా తన మాజీ భర్త నాగచైతన్య శోభిత ధూళిపాళతో నిశ్చితార్థం చేసుకోవడం ఒకరకంగా ఆమెకు షాక్ తగిలినట్లయిందని భావిస్తున్నారు. అధికారికంగా దీనిపై ఆమె స్పందించకపోయినప్పటికీ గతంలో వివిధ సందర్భాల్లో తన పెళ్లి, వివాహ జీవితంపై చేసిన పరోక్ష వ్యాఖ్యలు ప్రస్తుతం వైరలవుతున్నాయి. తన స్నేహితులతో కలిసి మరోసారి వీటన్నింటినీ మరిచిపోయి సినిమాల్లో బిజీ అవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది. తన సొంత బ్యానర్ లోనే నిర్మిస్తున్న మా ఇంటి బంగారంలో నటిస్తోంది. హిందీలో షారుక్ ఖాన్ సరసన ఓ చిత్రం చేయబోతోందంటున్నా రుకానీ ఇంతవరకు దీనిపై స్పష్టత రాలేదు. తన స్నేహితులు రాజ్ అండ్ డీకేతో కలిసి మరో వెబ్ సిరీస్ కోసం పనిచేయబోతోంది. అత్యంత ఉత్కంఠ రేకెత్తించే కథాంశంతో ఈ సిరీస్ తెరకెక్కబోతోందని, 'తుంబాద్' తరహాలో ఒక రహస్య ప్రపంచంలో సాగే కథలో నటించబోతోంది. తుంబాద్ పలు అవార్డులతోపాటు రివార్డులను కూడా కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. రహస్య ప్రపంచంలోకి ప్రేక్షకులు ఈ సిరీస్ లో కూడా సమంత పాత్ర ఎంతో ప్రత్యేకంగా ఉంటుందని చెబుతున్నారు. ప్రేమ, త్యాగం, కుట్రలు, విధి.. లాంటి అంశాలతో ఈ కథను తెరకెక్కించబోతున్నారు. ఈ సిరీస్ చూసే ప్రేక్షకులకు ప్రత్యేక ప్రపంచాన్ని పరిచయం చేయాలనే ఉద్దేశంలో దర్శకులు ఉన్నారు. చూస్తున్న ప్రతి క్షణం టెన్షన్ అనుభవించాలనేది వీరి లక్ష్యం. అందుకనుగుణంగా అవసరమైనవాటిని దర్శకులు సిద్ధం చేశారు. ముందుగా సినిమాగా తీద్దామనుకున్నప్పటికీ సిరీస్ అయితే బాగుంటుందని ప్లాన్ చేసుకున్నారు. ఈ సిరీస్ తనకు మంచి పేరు తెచ్చిపెడుతుందనే ఆశాభావంలో సమంత ఉన్నారు. ఈ సిరీస్ పూర్తయ్యేలోగా కొన్ని సినిమాలను ఒప్పుకునే అవకాశం ఉంది.

ఏఎన్ఆర్ కళాశాలలో గ్రంథపాలకుల దినోత్సవం

గుడివాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా॥ పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ డా॥ ఎస్.ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరము జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి డా॥ఎస్.ఆర్.రంగనాథన్ చేసిన కృషి అజరామరమైనదని కొనియాడారు. సామాజిక అభివృద్ధిలో గ్రంథాలయ అధికారుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.టి.ఆర్. కళాశాల పూర్వ గ్రంథాలయాధికారిణి పి. అనసూయ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతీ రోజు గ్రంథాలయములో గల పుస్తకాలు, దిన పత్రికలు, జర్నల్స్ చదువుకునే అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఎ.ఎన్.ఆర్. కళాశాల వైస్ -ప్రిన్సిపాల్ & గ్రంథాలయాధికారిణి బి.ఎస్.ఎస్. పద్మజ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు, వార్త పత్రికలు చదువుకునే అలవాటు నిత్యం కొనసాగించాలని అప్పుడే వారు మిగతా విద్యార్థుల కంటె జ్ఞాన సముపార్జనలో మెరుగుగా ఉంటారని తెలిపారు. ఈసందర్భంగా "కళాశాలలో గ్రంథాలయాల పాత్ర" అనే అంశం పై వక్తృత్వ ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పూజిత, సాయి దుర్గ మౌనిక, తేజస్విని, బాలు, జయ దుర్గ లక్ష్మి, గాయత్రి, లక్ష్మణ్, అజిత కుమార్, శ్రావణ లక్ష్మి, జె.వి. అజిత్ కుమార్ విజేతలుగా నిలిచారు. విజేతలను కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రెటరీ & కరస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు లు విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి.ఎస్. ప్రత్యూష, వి. సువర్ణ లక్ష్మి, బి.సుభాషిణి, వి. గోపి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల వెంబడి చిరు వ్యాపారులు.. ట్రాఫిక్ కు అవాంతరాలు సృష్టించొద్దు: ట్రాఫిక్ ఎస్.ఐ ప్రసాద్

గుడివాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : పట్టణంలోనీ ప్రధాన రహదారులు వెంబడి ట్రాఫిక్ అవాంతరాలకు కారణమవుతున్న తోపుడుబల్లపై ట్రాఫిక్ పోలీసులు సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ల మీదకు వచ్చిన తోపుడుబళ్లను ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చిరు వ్యాపారాలు నిర్వహించుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. తాము చిరు వ్యాపారులకు ఎటువంటి ఇబ్బంది కలిగించడం లేదని.. రోడ్లపై ఉన్న తోపుడుబళ్లను ట్రాఫిక్ కు ఇబ్బందుల తలెత్తకుండా పక్కకు మాత్రమే జరుపుతున్నామని ట్రాఫిక్ ఎస్.ఐ ప్రసాద్ తెలియజేశారు. పట్టణంలో వాహనాల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో వాహనదారులతో పాటుగా, చిరు వ్యాపారులు కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మారిన ట్రాఫిక్ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే స్థానిక శాసనసభ్యులు ప్రవేశపెట్టిన "ఐ లవ్ గుడివాడ" ప్రాజెక్టు లో తాము కూడా భాగస్వామ్యం అవుతు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై ప్రసాద్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ రత్నరాజు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

కృత్తివెన్ను నూతన ఎస్సైతో మర్యాదపూర్వక కలయిక

కృత్తివెన్ను,ఆగష్టు 12 (వార్తాప్రభ) : బదిలీపై కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ ఎస్ఐగా వచ్చి, బాధ్యతలు చేపట్టిన ఏ. పైడి బాబును మాజీ ఎంపీటీసీ మరియు నీటి సంఘం మాజీ అధ్యక్షులు నడకుదుటి ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసారు . బంటుమిల్లి ఎస్ఐగా దిగ్విజయంగా బాధ్యతలు నిర్వహించి, ఉన్నతమైన సేవలను అందించి కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ నకు ఎస్సైగా పైడి బాబు రావడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని ఈ సందర్భంగా ఆంజనేయులు తెలిపారు. కృత్తివెన్ను మండలానికి కూడా ఉన్నత స్థాయిలో సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపి, ఎస్ఐ పైడి బాబుకు అభినందనలు తెలియజేశారు

వసతి గృహాల్లో ఇబ్బందులు ఏమైనా ఉంటే మండల న్యాయ సేవాధికార కమిటీ సంప్రదించవచ్చు...

- ది ఛైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార కమిటీ గుడివాడ శ్రీ జి. సుబ్రహ్మణ్యం..

గుడివాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం ఈనెల 12వ తేదీన ది ఛైర్మన్, పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార కమిటీ, గుడివాడ శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు, బ్యాక్‌వర్డ్ క్లాస్ (బి.సీ.) సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ బాలికల వసతి గృహాము, అంగలూరును. ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీలకు ఆహార సదుపాయాలు, కాస్మోటిక్స్, వసతి రూములు, టాయిలెట్స్ లను పరిశీలించి.. వారికి ఉన్న కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే మండల న్యాయ సేవాధికార కమిటీ నందు సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ నటరాజ్‌గారు, గుడ్లవల్లేరు ఎస్.ఐ. మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188